**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:94 | గురువారం అక్టోబరు 30 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

## రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్దాలు ప్రచారం చేసింది. పేజి 2లో



## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

### తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

### బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. పేజి 2లో

## ముందస్తు చర్యల వల్లే నష్టాన్ని నివారించగలిగాం: సీఎం చంద్రబాబు

అమరావతి: తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు.
"సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి.
తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు.
పేజి 2లో



## కోనసీమ జిల్లాలో 20వేల ఎకరాల్లో వరి పంట నష్టం

### : మంత్రి అచ్చెన్నాయుడు



అమలాపురం: మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. పేజి 2లో

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

- సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు
- విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలి
- పాముకాటు మందుతో పాటు ఔషధాలు సిద్ధంగా ఉంచాలి



మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పేజి 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ



- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక
- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది.

పేజి 2లో

## అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు: మంత్రి సీతక్క




## తెలంగాణలో కుండపోత వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్






## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి: పవన్ కల్యాణ్

అమరావతి: మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పేజి 2లో

## చేయని నేరానికి 43 ఏళ్లు అమెరికాలో జైల్లోనే.. ఎవరీ వేదం సుబ్రహ్మణ్యం?



తొమ్మిది నెలల ప్రాయంలో భారత్ నుంచి అమెరికాకు పయనం.. 19 ఏళ్లకు స్నేహితుడి హత్య కేసులో అరెస్టై నాలుగు దశాబ్దాలు జైలు గోడల మధ్యే.. సుదీర్ఘ న్యాయపోరాటంతో చివరకు నిర్దోషిగా తేలినా మరో కేసులో మళ్లీ నిర్బంధంలోకి..! ఇదీ భారత సంతతికి చెందిన వేదం సుబ్రహ్మణ్యం అమెరికాలో ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితి! నాలుగు దశాబ్దాల కాలంలో అనేక మలుపులు తిరిగిన ఈ కేసు అమెరికా న్యాయవ్యవస్థ చరిత్రలోనే అత్యంత అసాధారణమైనదిగా నిలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే..

### స్నేహితుడి హత్య కేసు..

వేదం సుబ్రహ్మణ్యం (64) కుటుంబం 1962లో అమెరికాకు వలస వెళ్లింది. తండ్రి 1956లో పోస్ట్‌డాక్టోరల్ ఫెలోగా అగ్రరాజ్యానికి వెళ్లగా.. తల్లి లైబ్రేరియన్. వీరి కుమార్తె సరస్వతి అమెరికాలో జన్మించగా.. సుబ్రహ్మణ్యం 1961లో భారత్‌లో జన్మించారు. తొమ్మిది నెలల వయసు ఉన్నప్పుడు తల్లిదండ్రులతో (1962) ఆయన చట్టబద్ధంగా అమెరికా చేరుకున్నారు. పెన్సిల్వేనియాలోని స్టేట్ కాలేజీలో స్థిరపడిన వీరికి.. అమెరికా పౌరసత్వం కూడా వచ్చింది. సుబ్రహ్మణ్యం, థామస్ కిన్సర్(19)లు చిన్నప్పటి నుంచే స్నేహితులు. పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ విద్యార్థులు. 1980 డిసెంబర్‌లో థామస్ కనిపించకుండా పోయాడు. తొమ్మిది నెలల తర్వాత సెంటర్ కౌంటీలో శవమై కనిపించాడు. చివరిసారిగా థామస్‌తో సుబ్రహ్మణ్యం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు 1982లో అతడిని అరెస్టు చేశారు. పిస్తోల్‌తో కాల్చినట్లు ఆరోపించినప్పటికీ.. ఆ ఆయుధాన్ని మాత్రం గుర్తించలేకపోయారు. సరైన సాక్ష్యాధారాలు లేకుండానే హత్యా నేరం అభియోగాలు మోపారు.

విచారణ జరిపిన న్యాయస్థానం.. 1983లో దోషిగా నిర్ధరించి సుబ్రహ్మణ్యానికి జీవిత ఖైదు విధించింది. అధికారులు పాస్‌పోర్టు, గ్రీన్‌కార్డును స్వాధీనం చేసుకున్నారు. అప్పుడు సుబ్రహ్మణ్యం వయసు 22 ఏళ్లు. పెన్సిల్వేనియా జైల్లో ఉన్న సమయంలో అనేక డిగ్రీలు పూర్తిచేసిన ఆయన.. వందలాది మంది ఖైదీలకు పాఠాలు నేర్పించాడు. మరోవైపు ఇదే సమయంలో తాను నేరం చేయలేదని నిరూపించేందుకు నలభై ఏళ్లు ప్రయత్నాలు చేశాడు. అతడి కుటుంబం, స్నేహితులు సుదీర్ఘ న్యాయ పోరాటం చేసినప్పటికీ అనేక పర్యాయాలు చుక్కెదురైంది. కానీ.. బయటకు వస్తాననే ఓ చిన్న ఆశ మాత్రం అతడిలో సజీవంగా మిగిలింది.

### 2022లో కీలక మలుపు..

అక్రమంగా జైలు శిక్ష అనుభవిస్తున్న వారికోసం పోరాడుతున్న ఓ స్వచ్ఛంద సంస్థ సుబ్రహ్మణ్యానికి అండగా నిలిచింది. ఈ కేసును సమీక్షించి ఓ కీలక విషయాన్ని గుర్తించింది. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాటం కొనసాగించింది. చివరకు సరైన ఆధారాలు లేవని తేలడంతో పెన్సిల్వేనియా కోర్టు ఇటీవల అతడిని నిర్దోషిగా ప్రకటించింది. దీంతో అక్టోబర్ 3న జైలు నుంచి విడుదల కావాల్సి ఉన్నప్పటికీ.. కథ మళ్లీ మొదటికి వచ్చింది.

### మళ్లీ పోరాటమే..

నాలుగు దశాబ్దాల తర్వాత సుబ్రహ్మణ్యం బయటకు వస్తుండడంతో స్నేహితులు, కుటుంబ సభ్యుల్లో ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాల కేసులో అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని నిర్బంధించారు. హత్య కేసులో అరెస్టుకు కొంతకాలం ముందు సుబ్రహ్మణ్యంపై మాదకద్రవ్యాల సరఫరా కేసు నమోదు కావడం, ఆ కేసులో దోషిగా తేలడంతో చట్టపరంగా దేశ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే, అప్పటికే హత్య కేసులో జైల్లో ఉండటంతో ఆ చర్యలకు బ్రేక్ పడింది. తాజాగా ఆయన విడుదల కావడంతో తమ నిర్బంధంలోకి తీసుకున్న ఇమ్మిగ్రేషన్ అధికారులు.. ఆయన్ను భారత్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, భారత్‌లో




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

మొదటి పేజీ తరువాయి

అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

మొదటి పేజీ తరువాయి

పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు.

వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశిరచారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశర చేశారు.

## ముందస్తు చర్యల వల్లే నష్టాన్ని నివారించగలిగాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగింది." అని చంద్రబాబు తెలిపారు.

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## ఐఐటీ జోధ్‌పుర్ 'సూపర్ మెటల్'.. ఇది అత్యంత దృఢం!



జోధ్‌పుర్: 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా ఐఐటీ జోధ్‌పుర్‌కు చెందిన పరిశోధకులు సరికొత్త 'సూపర్ మెటల్' ను సృష్టించారు. 'TiAl-CA'గా పేరు పెట్టిన ఈ లోహం అత్యంత దృఢంగా, తేలికగా ఉంటుందని వెల్లడించారు. దీనికి సంబంధించిన వివరాలు 'మెటీరియల్ హొరైజన్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. "900 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద కూడా ఈ లోహం 1.1 గిగా పాస్కల్ ఒత్తిడిని తట్టుకోగలదు. ప్రస్తుతం విమానాల తయారీలో ఉపయోగించే లోహాలతో పోలిస్తే సగం బరువే ఉంటుంది.

ఈ లోహానికి పగుళ్లు రావడం, పెళుసుగా మారడం వంటి సమస్యలు ఉండవు. సాధారణంగా ఇటువంటి లోహాల్లో బోరాన్ వంటివి కలుపుతుంటారు. కానీ, దీనికి అవసరం లేదు. అనుకున్న ఆకృతిలోకి మార్చడం సులభం. 3డీ ప్రింటింగ్‌కు అనువుగా ఉంటుంది. నియోబియం, టంగ్‌స్టన్ వంటి ప్రత్యేక మూలకాలతో తయారు చేసిన ఈ 'సూపర్ మెటల్'ను తేలికైన, ఇంధనాన్ని ఆదా చేసే ప్లేన్ ఇంజిన్‌లు, రక్షణ పరికరాల తయారీలో వినియోగించవచ్చు. దీనిపై మరిన్ని పరిశోధనలు చేస్తున్నాం" అని పరిశోధకులు తెలిపారు.

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ఫ్ ÷ైటర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

మొదటి పేజీ తరువాయి

నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## కోనసీమ జిల్లాలో 20వేల ఎకరాల్లో వరి పంట నష్టం

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాధుర్, ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్‌వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు: మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో కుండపోత వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి




మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు.

వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది.

### ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్

హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి.

ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు

ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు.

# శ్రీ వర్షిత ఆత్మహత్య పై విచారణ జరిపించాలి

**శ్రీ వర్షిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 29**



వంగర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులు మనోధైర్యం కలిగి ఉండాలని, ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత విషయంలో న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుందని గంగాడి కృష్ణారెడ్డి భరోసా ఇచ్చి మాట్లాడారు. హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. వంగర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న శ్రీ వర్షిత ఆత్మహత్య విషయంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు . ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను తీర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని , ఫుడ్ పాయిజన్ లు శర మామూలుగా మారిపోయాయని ఆయన ఘాటుగా విమర్శించారు . విద్యాశాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ పాఠశాలను చక్కదిద్దాలనే ఆలోచన లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి , సర్కార్ బడులు, రెసిడెన్షియల్ పాఠశాల లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారి పై కఠిన చర్యలు**

**- నవంబర్ 1 నుంచి నవంబర్ 7 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్**

**- పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష**

**జన సముద్రం న్యూస్ : అక్టోబర్ 29 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**





గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రీతీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు.
గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.
గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.
గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్యానల్ లో ఎవరికి వారే,యమునా తీరే

**నత్తనడకన కరీంనగర్ కో ఆర్బన్ బ్యాంక్ ఎన్నికలు**

**గట్టి పోటీ ఇస్తున్న స్వతంత్ర అభ్యర్థులు**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 29**




మరో మూడు రోజుల్లో జరిగే కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో భాగంగా ఎవరికి వారే యమునా తీరేలా వారే గెలిచేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. గతంలో జరిగిన ఎన్నికల సమయంలో ఎన్ని ప్యానల్లు పోటీ చేసినా వారి ప్యానల్లు గెలిచేలా ప్రచారం నిర్వహించే వారు,కానీ ఈసారి జరిగే ఎన్నికలల్లో డైరెక్టర్ గా గెలవడానికి ఎవరి ప్రయత్నం వాళ్లే చేసుకుంటున్నారని సమాచార%శీ%. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఎవరికి వారే ఓటర్ల గృహాలకు లేదా ఏదైనా రహస్య ప్రదేశానికి పిలుపంచుకొని మంతనాలు చేస్తున్నారని పలువురు ఓటర్లు పేర్కొన్నారు.వీరితో పాటు స్వతంత్రంగా డైరెక్టర్లుగా పోటీ చేస్తున్న కొంత మంది అభ్యర్థులు కూడా గట్టి పోటీ ఇస్తుండటంతో ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యే అవకాశాలున్నాయని పలువురు ఓటర్లు తెలిపారు.ఈ పరిస్థితిల్లో ఓకే ప్యానల్ స్వీప్ చేస్తోందనేది అనుమానమే. మూడు ప్యానల్ల అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఉన్నవారే కావడంతో ముగ్గురు ఆశలు పెంచుకొని ఎవరికి వారుగా చైర్మన్ నేనే అంటూ చెప్పుకుంటుండటం తో ఓటర్లు అయోమయానికి గురి అవుతున్నారు.కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు 12 డైరెక్టర్ స్థానాలకు 56మంది పోటీ పడుతున్నారు. 43 మంది 9 జనరల్ స్థానాలకు, ఐదుగురు రెండు మహిళా స్థానాలకు, ఒక ఎస్సీ, ఎస్టీ స్థానానికి 8 మంది పోటీ పడుతున్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ కమిటీ సభ్యులతో ఈటెల భేటీ

**ముదిరాజుల రాజకీయ చైతన్యం కోసం పని చెయండి.ఈటెల రాజేందర్**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్,అక్టోబర్ 29**



కరీంనగర్ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు బుధవారం ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిశారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, ముదిరాజ్ సమాజం తెలంగాణ ఉద్యమంలోనూ, రాష్ట్ర సామాజికాభివృద్ధిలోనూ విశేష పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ నాయకులు చురుకుగా ముందుకు వచ్చి సమాజానికి ప్రాతినిధ్యం వహించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మహాసభ అధ్యక్షుడు గీకురు రవీందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ముదిరాజ్, గౌరవాధ్యక్షుడు కోలకాని నరసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు బండారి నరేందర్ ముదిరాజ్, జెట్టి బాలయ్య ముదిరాజ్, అధ్యయన వేదిక కమిటీ అధ్యక్షుడు బండారి భూమేష్ ముదిరాజ్, యువత అధ్యక్షుడు రెడ్డి సురేష్ ముదిరాజ్, కోశాధికారి గుంటుక శంకర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి కుంభ మల్లయ్య ముదిరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈటెల రాజేందర్‌ను నాయకులు ఆత్మీయంగా కలసి ఆశీర్వాదాలు పొందారు. త్వరలో పూర్తిస్థాయి జిల్లా కమిటీని ప్రకటిస్తామని అధ్యక్షుడు గీకురు రవీందర్ ముదిరాజ్ తెలిపారు.

### కరీంనగర్‌లో భారీ అగ్నిప్రమాదం..

**బట్టల షాపులో చెలరేగిన మంటలు**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 29**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కపిల డ్రస్సెస్ షోరూమ్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో క్షణాల్లోనే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో బట్టల దుకాణంతో పాటు వినాయక ఎంటర్ప్రైజెస్, ఫోటోగ్రఫి షాపు, కెనాన్ ఫోటోగ్రఫి దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.
సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా కపిల దుకాణం యాజమాన్యానికి భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

## మానవత్వం చాటుకున్న మధిర ప్రధాన ప్రెస్ క్లబ్

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..**

ప్రయాణికులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు



మొంథా తూఫాను దృష్ట్యా (బుధవారం) తుఫాన్ కారణంగా కాకినాడ పోటు నుండి సాయి నగర్ షిరిడి వెళ్లే ఎక్స్ప్రెస్ 2 గంటలపాటు నిలిచిపోయింది.ప్రయాణికుల ఇబ్బంది తెలుసుకొని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు మిరియాల శ్రీనివాసరావు ప్రెస్ అధ్యక్షులు పాగి బాలస్వామి, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, సహాయ కార్యదర్శులు దుబాసి రాజేష్, ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్, దోసపాటి విజయ్,ఏబీఎన్ గణేష్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల రెడ్డి,సిసిఎస్ సత్యనారాయణ, కమర్షియల్ ఇన్స్పెక్టర్ రమేష్ ,సురేష్, కృష్ణ సంజీవిని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సాయి స్థానిక ఆర్యవైశ్య బాధ్యులు సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ సంజీవిని స్వచ్ఛంద వ్యవస్థాపకులు కోన జగదీష్ పాల్గొన్నారు.విపత్తు సమయాలలో సహాయ సహకారాలు అందించడానికి మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ముందంజలో.....

## మెంథా తుఫాన్ ప్రభావంతో ఎల్కతుర్తి మండలంలో భారీ వర్షం

**జనసముద్రం న్యూస్ 29 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో మెంథా తుఫాన్ ప్రభావంతో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కుండపోత వర్షం కురిసింది. గంటల తరబడి కురిసిన ఈ భారీ వర్షం కారణంగా రహదారులు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగిపోగా, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఎల్కతుర్తి ప్రధాన కేంద్రంతో పాటు గోపాల్పూర్, వల్బాపూర్, దామెర గ్రామాల్లో వర్షం తీవ్రంగా నమోదైంది. రహదారులపై నిల్వ నీటితో రెండు చక్రాల వాహనదారులు జారి పడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది.
స్థానిక అధికారులు పరిస్థితిని సమీక్షించి, ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం కొనసాగితే మండలంలోని చెరువులు నిండిపోయే ప్రమాదం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

## భారీ వర్షానికి రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన చెట్టును-

**లంకా కొండయ్య చొరవతో వాహనదారులు ద్వారా తొలగింపు.**

**ప్రమాదం జరగకుండా మంచి మేలు**

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిది//గద్దల కళ్యాణ్..**



ఆసలే తుఫాన్... ఈదురు గాలులు మబ్బు నల్లగా మారింది ఎప్పుడు విరిగి పడిందో ఆ చెట్టు.. మధిర - విజయవాడ రోడ్ లో నూతనం గా ఇల్లేందులపాడు నిర్మించే అంబేడ్కర్ ఆడిటోరియం సమీపములో రోడ్ పై పడిఉన్న చెట్టును అందరూ చూసుకుంటూ చిన్న వాహన దారులు ఆటో,కార్లు రోడ్డు ప్రక్క కు ఉన్న బురదలో ఇబ్బందిగా వెళ్లు చున్నారు. ఏ వాహన దారుడు ప్రమాదం బారిన పడకూడదు అనే మానవత్వ భావన తో.. ప్రముఖ సంఘ సేవకుడు ఆరోగ్య పరివేక్ష కుడు లంకా కొండయ్య తాను దెందుకూరు విధినిర్వహణకు వెళ్తూ... కొంతమంది వాహనం దారులు ను ఆపి, ఆ చెట్టును రహదారికి అడ్డం లేకుండా తొలగించడం జరిగింది. ఈకార్యక్రమంలో కొండయ్యకు సహకరించిన వాహనాదారులు దెందుకూరు పగిడిపల్లి తిరుపతిరావు బంక గోపీ నాథ్ ఈదర వేణు జె సీ బి డ్రైవర్ సైదా మినవోలు ఎర్రుపాలెం ప్రయాణికులు ఈ సమాజం సేవలో పాల్గొన్నారు.ఈ లాంటి సేవా సహాయ కార్యక్రమాలు విపత్తులు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు మానవతా దృక్పధంతో ముందుండాలి అని కొండయ్య అన్నారు. మంచి ఆలోచన సార్ అని పలువురు ప్రయాణికులు కొండయ్యను అభినందించినారు.

## రెండో వార్డ్ ముస్లిం కాలనీలో భారీ వర్షాలకు నీట మునిగిన ఇండ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు..

**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**



భారీ తుఫాను వలన ముస్లిం కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలో ఇళ్లల్లోకి చేరిన వరదనీరు..
తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు..
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మరియు సిపిఎం నాయకులు రెండో వార్డ్ లో ముస్లిం కాలనీలో భారీ వర్షం వలన నీట మునిగినా ఇండ్లను పరిశీలిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ముస్లిం కాలనీ ఎంప్లాయిస్ కాలనీలో అకాల వర్షాల వల్ల నీళ్లు నిలువ ఉండి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని దీనికి పరిష్కారం మార్గం వెంటనే సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పడకంటి మురళి, పాపినేని రామ నరసయ్య, శీలం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు...

# ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు

**రైతులందరు అప్రమత్తంగా ఉండాలి**

**ధాన్యం బస్తాలు స్టోరేజ్ లో నిల్వ చేసుకోవాలి**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



అల్పపీడన తూఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల వల్ల చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో కుప్పలుగా పోసిన ధాన్యం నీటిలో తడవకుండా ధాన్యంపై పూర్తిగా కవర్లు కప్పి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకూడదని, ధాన్యాన్ని తడవకుండా రైతులు కూడా జాగ్రత్తగా చూసుకోవాలని, ధాన్యం బస్తాలు నిల్వలు స్టోరేజ్ లో నిల్వ చేసుకోవాలని మార్కెట్ అధికారులు, సిబ్బందితో కలిసి మార్కెట్ మొత్తం పూర్తిగా పర్యవేక్షించి రైతులు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్.

# తుఫాను వరద ముంపుకు గురైన కస్తూరిబా హై స్కూల్ మరియు బాలికలజూనియర్ కళాశాల

**సందర్శించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ దృష్టికి తీసుకువెళ్లిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29
మహబూబాబాద్ జిల్లా ప్రిన్సిపాల్ భవాని తో పాటు సంబంధిత ఉన్నతాధికారులతో సెల్ ఫోన్ లో మాట్లాడి తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆదేశాలు.ఎమ్మెల్యే ఆదేశాలతో కస్తూరిబా ను సందర్శించిన జడ్పీ సీఈవో మరియు మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక కస్తూరిబా మా బాలికల పాఠశాల కళాశాల భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపుతో నిండిపోగా వెంటనే సమస్యను తెలుసుకొని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కస్తూరి పాఠశాల మరియు కళాశాలను సందర్శించి వెంటనే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి మురళి నాయక్ తో ఫోన్లో సమస్య గురించి వివరించి ఈ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఫోన్లో కోరారు మరియు కస్తూరిబా ప్రిన్సిపాల్ భవాని తో ఫోన్లో ఎమ్మెల్యే తో మాట్లాడించి సమస్య తీవ్రతను బి అజయ్ సారధి రెడ్డి వివరించారు ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే బి మురళి నాయక్ సమస్యను పరిష్కరిస్తానని మరియు స్థానిక ఉన్నతాధికారులకు కస్తూరి పాఠశాల మరియు కళాశాలకు సందర్శించి విద్యార్థినీలకు బాలికలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలపడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బి మురళి నాయక్ ఆదేశాలతో జడ్పీ సీఈవో మరియు మున్సిపల్ కమిషనర్ మరియు ఎమ్మార్వో సందర్శించి విద్యార్థినిలకు బాలికలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడడం జరిగింది ఇక్కడ ఇబ్బంది అయినచో వెంటనే రిహాబిలిటేషన్ పునరావాస కేంద్రానికి తరలించాలని ప్రిన్సిపల్ భవాని కి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్ జవాన్ శ్రీనివాస్ పెరుగు కుమార్ మంద శంకర్ తండా శ్రీనాథ్ మాధవి రమ మధు నాగరాజు సైదులు తదితరులు మరియు కస్తూరిబా టీచర్స్ ఉన్నారు

## మొంథా తుఫాన్ కారణంగా జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**తుఫాన్ తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి**
**-బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.29)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-మొంథా తుఫాను కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజికవేత్త బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ స్తంభాలను,విద్యుత్ వైర్లను,ట్రాన్స్ ఫార్మర్లను తాకకుండా ఉండాలని, మ్యాన్ హెూల్స్,డ్రైనేజీలను చూసుకుని నడవలని,ఉధృతంగా ప్రవహించే చెరువులు,వాగుల వద్దకు వెళ్లకుండా ఉండాలని,వ్యవసాయ,తదితర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్త ఉండాలని,పాత గోడలు,పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తు జాగ్రత్తగా తీసుకోవాలని,అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని అన్నారు.సహాయక చర్యలు చేపట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని కోరారు.అలాగే అకాల వర్షం తోటి వరి,పత్తి అధికంగా నష్టం అవుతుంది.కావున ప్రభుత్వం రైతులను తక్షణమే ఆదుకోవాలని,ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞాపన చేస్తున్నామని తెలిపారు.

## వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యత చాటాలి

**-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
ఈనెల 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కరీంనగర్ లో నిర్వహించే యూనిటీ మార్చ్ ప్రోగ్రాంని విజయవంతం చేయాల్సిందిగా చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని 560 సంస్థానాలను ఒక జెండా కిందికి తెచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతలో ఐక్యత స్ఫూర్తిని నింపే విధంగా పలు కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించాలని అదేవిధంగా అక్టోబర్ 31 వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అన్ని గ్రామాల్లో పురస్కరించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు భారతదేశ మొట్టమొదటి హెూం శాఖ మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్, నిజాం నియంతృత్వ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించినటువంటి గొప్ప నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య తాజా మాజీ ఎంపీటీసీ తోట కోటేష్ తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, జడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ బైరబోని కిట్టు గౌడ్, విలాసాగరం అంజయ్య, జొంగోని తిరుపతి గౌడ్, ఎడ్ల సురేష్, గుండె వెంకటేష్, కాదాసి అఖిల్, గాండ్ల వేణు, ఎడవల్లి రాజారాం కాయిత సాయి, రాపల్లి శ్రీనివాస్, తాళ్ల పెల్లి రవి, సింగ సాని నరేష్, మొగిలి శంకర్ తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి చామల కృషితో జనగామలో సాతవాహన ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నిలుపుదల



యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.29)
జనసముద్రం న్యూస్ భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి గత నెలలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాత్సవ కి చేసిన విజ్ఞప్తి మేరకు,దక్షిణ మధ్య రైల్వే (సౌత్ సెంట్రల్ రైల్వే) విజయవాడ %-% సికింద్రాబాద్ శతవాహన ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెంబర్స్.12713/12714) రైలుకు జనగాం రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజ్ మంజూరు చేసినట్లు ప్రకటించింది.ఈ సదుపాయం ప్రయోగాత్మకంగా 2025 అక్టోబర్ 30వ తేదీ నుండి అమల్లోకి రానుంది.జనగాం జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం.ఇక్కడి ప్రజలు,విద్యార్థులు,ఉద్యోగులు మరియు వ్యాపారవేత్తలు తరచూ హైదరాబాద్,విజయవాడలకు ప్రయాణిస్తుంటారు.శతవాహన ఎక్స్‌ప్రెస్‌కు జనగాం స్టేషన్‌లో స్టాపేజ్ కల్పించడం వలన ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుంది.ప్రాంతీయ కనెక్టివిటీ మెరుగుపడుతుంది.ఈ ప్రజా విజ్ఞప్తిని గౌరవించి తక్షణం స్పందించిన దక్షిణ మధ్య రైల్వే యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.అలాగే,ఆయన ఈ నిర్ణయం జనగాం మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులుగా జెన్న జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా దాసరి పాండు**





యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.29)
జనసముద్రం న్యూస్ భువనగిరిలోని సుందరయ్య భవనంలో జరిగిన తెలంగాణ హాల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ జరిగింది.ఈ సందర్భంగా 17 మందితో జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులుగా జెన్నా జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా దాసరి పాండులు,ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ,చంద్రయ్య,బందేల భిక్షం,సహాయ కార్యదర్శులుగా సత్తయ్య,నరసింహ,స్వామి,కోశాధికారిగా భువనగిరి రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుహమాలి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో పట్టించుకోవడం లేవని అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం వల్ల హమాలి కార్మికులకు కార్మిక చట్టాలైన ఈఎస్ఐ,పీఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం పెన్షన్ సౌకర్యం కల్పించడం లేదని,జిల్లాలో ఉన్న ఆల్ హ మాలి కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో కర్షక సొసైటీ అధ్యక్షుడు వెల్మ ఏ వన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి ఓరుగల శేఖర్ తిరుపతి వెల్మ బాలకృష్ణారెడ్డి మణిశంకర్ రెడ్డి బడుగు లత పెద్దెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బ్యాంకు ఖాతా వివరాలను సవరించుకోవాలి,

**మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 29:
మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తమ విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ వివరాలను సవరించుకోవాలని మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.టి.ఎఫ్. ప్రొసీడింగ్ లను జనరేట్ చేసి ట్రెజరీకి అప్ లోడ్ చేసినప్పుడు విద్యార్థుల ఈ- పాస్ బ్యాంక్ ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ సరిగా లేదని చూపిస్తుందని, ఈ కారణంగా బిల్లులు ట్రెజరీకి అప్లోడ్ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ తనిఖీ చేసుకోవాలని, సవరించేందుకు, ఎం. టి. ఎఫ్. బిల్లులు జారీ చేయడానికి మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్ - 5 లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పూర్తి వివరాలతో జాబితా తయారుచేసి ఆయా కళాశాలల కవరింగ్ లేఖలతో సమర్పించాలని తెలిపారు.

## ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక



**అధ్యక్షులుగా జెన్న జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా దాసరి పాండు**
యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.29)
జనసముద్రం న్యూస్ భువనగిరిలోని సుందరయ్య భవనంలో జరిగిన తెలంగాణ హాల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ జరిగింది.ఈ సందర్భంగా 17 మందితో జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులుగా జెన్నా జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా దాసరి పాండులు,ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ,చంద్రయ్య,బందేల భిక్షం,సహాయ కార్యదర్శులుగా సత్తయ్య,నరసింహ,స్వామి,కోశాధికారిగా భువనగిరి రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుహమాలి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో పట్టించుకోవడం లేవని అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం వల్ల హమాలి కార్మికులకు కార్మిక చట్టాలైన ఈఎస్ఐ,పీఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం పెన్షన్ సౌకర్యం కల్పించడం లేదని,జిల్లాలో ఉన్న ఆల్ హ మాలి కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు అన్నారు.

## విద్యార్థుల బ్యాంకు ఖాతా వివరాలను సవరించుకోవాలి,

**మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 29:
మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తమ విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ వివరాలను సవరించుకోవాలని మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.టి.ఎఫ్. ప్రొసీడింగ్ లను జనరేట్ చేసి ట్రెజరీకి అప్ లోడ్ చేసినప్పుడు విద్యార్థుల ఈ- పాస్ బ్యాంక్ ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ సరిగా లేదని చూపిస్తుందని, ఈ కారణంగా బిల్లులు ట్రెజరీకి అప్లోడ్ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ తనిఖీ చేసుకోవాలని, సవరించేందుకు, ఎం. టి. ఎఫ్. బిల్లులు జారీ చేయడానికి మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్ - 5 లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పూర్తి వివరాలతో జాబితా తయారుచేసి ఆయా కళాశాలల కవరింగ్ లేఖలతో సమర్పించాలని తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డ కు పుస్తే మట్టెలు అందజేత



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29
మల్కాజిగిరి వినాయక్ నగర్ లో నివాసం ఉంటున్న కుమార్ సైకిల్ రిపేర్ చేసుకుటు జీవనం గడుపుతుండు తన కూతురు సౌజన్య వివాహానికి ఆనంద్ బాగ్ లో నివాసం ఉండే వ్యాపారవేత బోడిగే స్రవంతి కవిత శ్రీనివాస్ గౌడ్ లు పుస్తె మట్టలను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సైకిల్ షాప్ లో రిపేరు చేసుకుని జీవనం గడుపుతున్న కుమార్ నిరుపేద అయినందున వారి కూతురు వివాహానికి సహాయం చేయాలనే దృక్పథంతో మా వంతుగా సహకారాన్ని అందించామని చెప్పారు.పేదవారికి సహాయం చేస్తే ఆత్మ సంతృప్తి కలుగుతుందని అందుకోసమే సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు వారు తెలిపారు.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా కొండ అశోక్ ఎన్నిక

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.29)**
జనసముద్రం న్యూస్ చౌటుప్పల్ పట్టణంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలు జరగగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొండ అశోక్ ను జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పాండాల మైసయ్య,మచ్చ భాస్కర్,రాంపల్లి సోములు,మట్ట బాలరాజు,రంగ కొండల్,గడ్డమీది సోములు లను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేశారని కొండా అశోక్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కొండ అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నారని చెట్లను ఎక్కేటప్పుడు ప్రమాదం జరిగి అనేక



కుటుంబాలు తమ ఇంటి పెద్దదిక్కునే కోల్పోతున్నారని,దీనితో ఆ కుటుంబమే ఆగమైపోతుందిన ఆవేదన వెలిబుచ్చారు. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారని,ప్రభుత్వము వీరికి ఇస్తామన్న ఎక్స్‌గ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెట్టడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు అందరికీ అందించాలని,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు,ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని,నీరా,తాటి,ఈత ఉత్పత్తులకు నిధులు కేటాయించి యువతీ,యువకులకు ఉపాధి కల్పించాలని,నందనం గ్రామంలో నిర్మించిన నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలని,గ్రామాలలో ప్రభుత్వ భూములలో తాటి,ఈత చెట్లను నాటి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం రానున్న కాలంలో సంఘము ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు,

**జైపూర్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా( ఐపీఎస్)**

**ప్రతి పౌరుడు పోలీసే, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ (ఐపీఎస్)**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లా జైపూర్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం రోజున జైపూర్ మండలంలోని ఇందారం వద్ద గల మహి ఫంక్షన్ హాల్ లో అమరవీరుల త్యాగాలకు నివాళిగా పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు, మెగా రక్తదాన శిబిరానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, (ఐపీఎస్) ముఖ్య అతిథిగా హాజరై ,మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., తో కలిసి ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు





చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. పలు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా ( ఐపిఎస్) మాట్లాడుతూ పోలీస్ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు, యువత సహకరించినప్పుడు పోలీస్ వారి ఉత్సాహం, విశ్వాసం రెట్టింపు అవుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మారుమూల ప్రాంతంలను పోలీస్ వారు సందర్శించడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం ఒక పోలీస్ శాఖ తోనే సాధ్యం అవుతుంది అన్నారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని దేశ రాష్ట్ర అభివృద్ధిలో, సామాజిక సామరస్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంఘవిద్రోక శక్తులు దేశంపై గాని రాష్ట్రంపైగా దాడీలకు పాల్పడినప్పుడు ఐక్యమత్యంగా ఉండి రక్షించుకోగలం అన్నారు. రాష్ట్ర, దేశ రక్షణ కోసం పోలీస్, ఇతర సెంట్రల్ అర్మడ్ ఫోర్స్ లలో ఉద్యోగాలను సాధించి రాష్ట్ర దేశ రక్షణ కొరకు దోహదపడటం, సహకరించడం చేయాలనీ కోరారు. రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా ప్రజల అత్యవసర పరిస్థితి ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్త దాన శిబిరం లు ఓపెన్ హౌస్ లు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఇలాంటి సమయంలో మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో ఉన్న వారికీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచిందిఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, చెన్నూర్ ఇన్స్పెక్టర్ దేవేందర్, చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె నరేష్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్, లక్ష్మి ప్రసన్న, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

**భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ప్రెస్ మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో కృష్ణ ఎక్స్‌ప్రెస్,నిలిపివేత ప్రయాణికులకు పోలీసుల మానవతా సేవ**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ రైల్వేస్టేషన్ లో ప్రయాణికులకు ఆహారపదార్థాలు, వాటర్ బాటిల్స్ అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ప్రెస్ మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలు నిలిపివేయడం



జరిగింది. ఈ సందర్భంగా రైలులో ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి సంబంధిత పోలీసు అధికారులను సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్పీ మార్గదర్శకత్వంలో మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి , రూరల్ సీఐ సరవయ్య , డోర్నకల్ సీఐ చంద్రమౌళి మరియు సిబ్బంది, ఎస్ఐలు మరియు కానిస్టేబుళ్లు రైల్వే స్టేషన్‌కు చేరుకొని రైలులోని ప్రయాణికులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు, పులిహోర పొట్లాలు అందజేశారు. రైలు ఆలస్యం అయినప్పటికీ, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా పోలీసు సిబ్బంది సకాలంలో సహాయం అందించి మానవతా సేవను చాటారు.
ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,మహబూబాబాద్ పోలీస్ ఎప్పుడూ ప్రజలతో ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడైనా సహాయం అవసరమైతే ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు” అని తెలిపారు.

# విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనం అందించాలి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29:**
భీమారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలుర) ను బుధవారం రోజున భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్ సందర్శించారు, భీమారం మండల ఎంపీడీవో, మధుసూదన్ మాట్లాడుతూ పరిశుభ్రమైన భోజనాన్ని పాఠశాల విద్యార్థులకు అందించాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని తమ వంతుగా అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు, వారి వెంట గిరిజన పాఠశాల అధికారులు ఉన్నారు



# భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ ప్రెస్, మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో కృష్ణ ఎక్స్‌ప్రెస్,నిలిపివేత.

**ప్రయాణికులకు పోలీసు సిబ్బంది మానవతా సహాయం అభినందించిన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29**
మహబూబాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ ప్రెస్, మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైళ్లలో ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ స్పందించి సంబంధిత పోలీసు అధికారులను సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి , రూరల్ సీఐ సరవయ్య , డోర్నకల్ సీఐ చంద్రమౌళి మరియు సిబ్బంది, ఎస్ఐలు మరియు కానిస్టేబుళ్లు రైల్వే స్టేషన్‌కు చేరుకొని రైలులోని ప్రయాణికులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు, పులిహోర పొట్లాలు అందజేశారు. రైలు ఆలస్యం అయినప్పటికీ, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా పోలీసు సిబ్బంది సకాలంలో సహాయం అందించి మానవతా దృక్పథంతో సాయం చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... మహబూబాబాద్ పోలీస్ ఎప్పుడూ ప్రజలతో ఉంటారని, అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడైనా సహాయం అవసరమైతే ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు.





ప్రజలకు సేవ చేయడం పోలీసుల ప్రధాన ధ్యేయమని, వర్షం వంటి విపత్తు సమయంలో ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.
మానవతా దృక్పథంతో స్పందించి భారీ వర్షాల్లో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులకు సహాయం చేస్తున్న మహబూబాద్ జిల్లా పోలీసులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభినందించారు. ఆపదలో ఆదుకున్న పోలీస్ సిబ్బంది కృషిని ప్రశంసించారు.

# నూతన తహశీల్దార్ చంద్రశేఖర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తాల్క రాములు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.29)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టినటువంటి బి.చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తాల్క రాములు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ దళితులపై అవాంఛనీయ సంఘటనలు అట్రాసిటీ కేసులు,కుల వివక్షత ఇలాంటివి ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జహిర్ యుద్దీన్,ఏ.భాగ్య లక్ష్మి,బొడ్డు నర్సింగ్ రావు లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# డిగ్రీ ఫీజుల తేదీలను పొడిగించాలి, పి డి ఎస్ యు

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29:**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ డిగ్రీ కళాశాలలో పి డి ఎస్ యు, విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థుల ఫీజుల తేదీలను పెంచాలని పి డి ఎస్ యు నాయకులు అన్నారు, పి డి ఎస్ యు మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ మాట్లాడుతూకాకతీయ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఫీజులు నేటితో ముగించడంతో మిగతా విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. బడుగు, బలహీన, వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే డిగ్రీ విద్యార్థుల ఫీజుల తేదీలను పొడిగించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడి ఎస్ యు గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జి. అంజి,అసిఫ్, విజయ్,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.




# వర్షాలతో నష్టపోయిన పత్తి,వేరుశనగ రైతులను ఆదుకోవాలి..

**- వెంటనే సహాయక చర్యలను చేపట్టాలి..**
**- దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి..**
**- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్ ముదిరాజ్..**

**వెల్దండ,అక్టోబర్,30(జనసముద్రం న్యూస్)**
భారీ వర్షాలతో అతలాకుతలమైన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టిఆర్ఎస్ జిల్లా నాయకుడు, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన వెల్దండ మండల కేంద్రంలో నీ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పత్తి వేరుశనగ పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.. అందుకు గాను వెంటనే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి గ్రామాల్లో రైతుల పండించిన పంటలు నష్టపోయిన తీరును గుర్తించాలని డిమాండ్ చేశారు.. నష్టపోయిన పత్తి వేరుశనగ, పంటలను అంచనావేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.. ఇప్పటికే రైతుబంధు సరిగ్గా లేక పంటలు పండక పోవడంతో నష్టాల పాలైన రైతులకు మునిగే నక్క మీద తాటికాయ పడ్డట్లుగా భారీ వర్షాలతో పత్తి వేరుశనగ దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని ఆయన అన్నారు.. పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు..అదేవిధంగా భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో చాలా చెట్లు విరిగిపడ్డాయని రోడ్లు ,వంతెనలు తెగిపోయాయని వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలని మోక్తాల శేఖర్ డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు..



# మనలో ఐక్యత లేకపోవడం వల్ల ఒకరిని దించి మరొకరిని అధికారంలో కూర్చోబెట్టడానికి మాత్రమే మనం పనికి వస్తున్నాము.

**- ఇక ఇది ఎన్నో రోజులు ఇది నడవదు.**
**- బీసీలలో చైతన్యం వచ్చింది రాజ్యాధికారం వచ్చేంతవరకు ఇది ఆగదు.**
**- జెండాలు ఎజెండాలు లేకుండా తెలంగాణ రాష్ట్ర సాధన ఎజెండా కోసం అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు పనిచేశాయి.**
**- లౌక్యాన్ని ప్రదర్శించి బీసీ రిజర్వేషన్ల సాధన ఏకైక అజెండాగా అన్ని పార్టీలను ఏకం చేసే రాజకీయ వేదికను తయారు చేయండి.. అందరినీ ఏకం చేయండి.**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29

తెలంగాణ సగర సంఘం ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.
రవీంద్ర భారతిలో జరిగిన ఈ పురస్కారాల ప్రధానం తరువాత ఆయన మాట్లాడుతూ..
- ప్రతిభా పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
- దేశంలో అసమానతలు పోవాలంటే విద్యనే దానికి మూలమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. చదివే సకల సమస్యలకు పరిష్కారమని చెప్పారు.
- ఈరోజు గుడిసెల్లో ఉన్నవారు కూడా చదువుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు రావాలంటే కష్టంగా మారింది.
- అనేక కొట్లాటల తరువాత బీసీ రిజర్వేషన్ వచ్చింది.
- ఎస్సీ,ఎస్టీ లకు ఎంత జనాభా ఉంటే అంత రిజర్వేషన్లు అమలవుతున్నాయి.
- లక్షదీప్ లో 100% రిజర్వేషన్లు అమలవుతున్నాయి.
- మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ 80 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.
. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత 50 శాతం సీలింగ్ అనే కాన్సెప్ట్ పోయింది.
- కొన్ని రాష్ట్రాల్లో 50 శాతం సీలింగును దాటి రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయి.




- అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసినప్పుడు 20 ఏళ్లలో దేశంలో సమానత్వం వస్తుంది కులాలు అంతరిస్తాయి అని భావించారు. కానీ ప్రజాస్వామ్యంలో విషాదకరమైనది ఏంటంటే 79 సంవత్సరాల తర్వాత కూడా రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్స్ వస్తున్నాయి.
- సమాజంలో అంతరాలు పెరుగుతున్నాయి.
- అందుకే ఈ అంశాలపై మనం సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉంది
- సమాజానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలి.
- చట్టం ఎప్పుడూ జడపదార్థం కాదు.
- నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు బీసీలలో ఉన్న అన్ని కులాలను పిలిచి 40 రోజుల అసెంబ్లీలో సమావేశాలు ఏర్పాటు చేశాను..
- వారి బాధలు వింటే దుఃఖం వచ్చింది.
- చాలా కులాలకు కనీసం కుల సర్టిఫికెట్లు కూడా లేని దుస్థితిలో ఉండే.
- ఆలాంటి 35 కులాలకు కుల సర్టిఫికెట్లు అందించాం.
- చిన్న కులాలకు బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎంట్రన్స్ లేకుండా అడ్మిషన్లు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేశాను.
- ప్రధాని నరేంద్ర మోడీ ఎల్ బి స్టేడియంలో మందకృష్ణ మాదిగ మీటింగ్లో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో న్యాయబద్ధమైన డిమాండ్ కోసం ప్రజలు సుదీర్ఘంగా పోరాటం చేస్తే దానిని అణిచి వేసే హక్కు ఎవరికీ లేదు అని చెప్పారు. అందుకే మన డిమాండ్స్ పట్ల పోరాటం కొనసాగించాలి.
- బ్రాహ్మణ, వైశ్య లాంటి ఒకటి రెండు కులాలు మాత్రమే దేశమంతా ఒకటే కులం గా కొనసాగుతున్నాయి.
- కొన్ని కులాలు మన రాష్ట్రంలో బీసీలైతే మరో రాష్ట్రంలో ఎస్సీ కులాల కిందికి వస్తాయి.
- కేంద్ర ప్రభుత్వం జనగణన చేస్తానని ప్రకటించింది.
- దేశవ్యాప్తంగా జనగణన జరగాల్సిందే.
- సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులపై రిపోర్టు తయారు చేయాల్సిందే.
- సుప్రీంకోర్టు నిబంధనకు అనుగుణంగా, రాజ్యాంగబద్ధంగా బీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయి రాష్ట్రం తమిళనాడు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్ల పాటు సర్వే చేసి సుప్రీంకోర్ట్ ముందు పెడితే కోర్టు కూడా ఏం చెయ్యలేక పోయింది.
- మన రాష్ట్రంలో కూడా అలా చేయాలి కానీ ఇక్కడి వారికి ఆ చిత్తశుద్ధి లేదు.
- ఇది ఆషామాసి విషయం కాదు బ్రతుకు సంబంధించిన విషయం రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకొనే ప్రయత్న చేయవద్దు.
- బీసీల జీవితాలతో చెలగాట మాడవద్దు.
- మోసం చేయాలని చూస్తే అదే ఉచ్చులో చిక్కుకొని గిలగిలలాడక తప్పదు అని హెచ్చరిస్తున్నాను.
- ప్రజలు అమాయకులు అనుకుంటే అంతకంటే వెర్రిబాగులతనం ఇంకోటి ఉండదు.
- సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెడతారు.
- ఇది ఒక నాయకుడి, ఒక పార్టీ జాగిరో కాదు ప్రజల జాగీరు.
- ప్రజలు విశ్వాసం కోల్పోతే బండకేసి కొడతారు.
- అణచివేత గురయ్య వారికి, ఆకలికి దుఃఖానికి అనుభవించే వారికి రెండు బాధ్యతలు ఉంటాయి.. ఒకటి కుటుంబాన్ని కాపాడుకోవడం రెండు మన సమాజం కోసం అండగా నిలబడటం. సంఘటితంగానే ఉంటేనే మనం విజయం సాధిస్తాం.
- తెలంగాణ ఉద్యమంలో పార్టీ జెండాలు పక్కన పెట్టి ఏకైక అజెండాగా పని చేసాము బీసీ రిజర్వేషన్ల కోసం కూడా అదే విధంగా ఉద్యమించాలి.
- మనం ఇంకొకరిని దూషించాల్సిన అవసరం లేదు మనకు కావాల్సింది అడగాలి.
- తెలంగాణ గడ్డమీద బీసీలు ఎక్కువగా ఉండి ఇంత చైతన్యవంతం ఉన్న తర్వాత కూడా ఇన్ని రోజులు రాజ్యాధికారం ఎందుకు రాలేదు మనం ఆలోచన చేసుకోవాలి.
- పాలకులు ప్రజల మీద ప్రేమతో సమస్యలు పరిష్కరించరు..
- వారి రాజకీయ అవసరాల కోసం మనకు రాయితీలు ఇస్తారే తప్ప మనకోసం ఇవ్వరు.

- ప్రతిభకు కులం పేదరికం అడ్డం కాదు.
- మన తల్లిదండ్రులు ఎంత కష్టపడి మనల్ని చదివిస్తున్నారు ఎప్పుడు గుండెల్లో ఆలోచన చేసుకోవాలి.
- ఈ జాతిలో పుట్టిన బిడ్డలు మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.
- మీ వెంట ఎల్లవేళలా ఉంటానని తెలిపారు.
ఈ సమావేశంలో.. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సాగర్, రిటైర్డ్ ఐపిఎస్ రతన్, సత్య సగర, హరికిషన్ సాగర్, కుమార స్వామి, సతీష్ సాగర్, మారుతి సాగర్, ఆంజనేయులు, ప్రవంతి సాగర్, పల్లవి, సురేష్,మహేంద్ర, సాయి గణేష్. తదితరులు పాల్గొన్నారు

## వంగర పీవీనరసింహారావు రెసిడెన్షియల్ పాఠశాలలో శ్రీ వర్షిత మృతిపై సందేహాలు

**పాఠశాలలో శ్రీ వర్షిత ఆత్మహత్యపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం**

జనసముద్రం న్యూస్ 29 అక్టోబర్
ఎల్కతుర్తి మండలం

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ బుధవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,,భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పీవీ నరసింహారావు రెసిడెన్షియల్ పాఠశాలలో ఇటీవలే ఉరివేసుకొని మృతి చెందిన విద్యార్థిని వర్షిత మరణం చుట్టూ తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నత అధికారుల చేత సమగ్ర విచారణ జరపాలని శ్రీ వర్షిత మరణించిన రోజున



డ్యూటీలో ఉన్న ప్రిన్సిపాల్ టీచర్లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత తండ్రి తిరుపతి డార్మెంటు రూమ్ ను స్వయంగా పరిశీలించి నా కూతురు ఉరివేసుకున్న చోట తాడును కట్టుకునే ఎత్తు నాకే అందడం లేదు ఆమెకి ఎలా సాధ్యమైంది అని నా కూతురును చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని శ్రీ వర్షిత తండ్రి తిరుపతి అన్నటువంటి విషయాన్ని ఉన్న అధికారులు పరిగణంలోకి తీసుకోవాలని తెలిపారు. ఇది సాధారణ ఆత్మహత్య కాదు వర్షిత మరణం వెనక దాగి ఉన్న అఘాయిత్యం ఉందని అన్నారు ఇది ప్రభుత్వ హత్యానా? లేక టీచర్ల చేత జరిగిన అంత్యనా? ప్రజలకు సమాజానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద దుర్ఘటన జరిగిన స్థానిక ప్రజా ప్రతినిధులు పరామర్శించకపోవడం తీవ్రంగా ఖండించారు. శ్రీ వర్షిత కు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కో ఇన్చార్జి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు చెలుముల రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మధిర ప్రధాన ప్రెస్ క్లబ్

**ప్రయాణికులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర, అక్టోబర్ 29.

విపత్తు సమయాలలో సహాయ సహకారాలు అందించడానికి మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ముందంజలో ఎల్లప్పుడూ ఉంటుంది అనటానికి ఇదొక నిదర్శనం మొంతా తూఫాను దృష్ట్యా (బుధవారం) తుఫాన్ కారణంగా కాకినాడ పోటు నుండి సాయి నగర్ షిరిడి వెళ్లే ఎక్స్ప్రెస్ 2 గంటలపాటు నిలిచిపోయింది.
ప్రయాణికుల ఇబ్బంది తెలుసుకొని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు మిరియాల శ్రీనివాసరావు ప్రెస్ అధ్యక్షులు పాగి బాలస్వామి, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, సహాయ కార్యదర్శులు దుబాసి రాజేష్, ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్, దోసపాటి విజయ్,ఏబీఎన్ గణేష్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల రెడ్డి,సిసిఎస్ సత్యనారాయణ, కమర్షియల్ ఇన్స్పెక్టర్ రమేష్ ,సురేష్, కృష్ణ సంజీవిని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సాయి స్థానిక ఆర్యవైశ్య బాధ్యులు సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ సంజీవిని స్వచ్ఛంద వ్యవస్థాపకులు కోన జగదీష్ పాల్గొన్నారు.









## ఆటోమేటిగ్గా గుర్తించే ఆధునిక సిసి కెమెరాలు ఏర్పాటు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా. ప్రతినిధి (అక్టోబర్ 29)



వేములవాడ పట్టణ వాహనదారులకు బిగ్ అలెర్ట్..ఇకపై సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్..సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు,వ్యాపారస్తులు,ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి.వేములవాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేస్తూ,వాహనాలను ఆటోమేటిక్గా గుర్తించే ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలు,వేములవాడ పట్టణానికి వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణనికి వచ్చే 05 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

# జిల్లా కలెక్టర్ కు బండి ఫోన్

**మానేర్ తెలంగాణా న్యూస్**

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 29



జిల్లా కలెక్టర్ కు బండి ఫోన్ మొంథా తుపాన్ కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో గల రైతులను అన్ని వర్గాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ కు ఫోన్ ద్వారా సూచించారు బారీ వర్షం వరద నష్టం పై అడిగి తెలుసుకున్నారు వర్ష ప్రభావిత ప్రాంతం లో పర్యటించాలని అధికారులను ఆదేశించారు పంటలు నష్టపోతున్న పరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం అవుతుందని బండి విమర్శించారు వర్షాలు వస్తాయని హెచ్చరించిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ను తీవ్రంగా దుయ్యబట్టారు.

# మొంథా తుఫాన్ కారణంగా జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలి

**తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.29)



జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ తుఫాన్ వర్షం కారణంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలని కోరారు.వృత్తిపరంగా వార్త సేకరణలో భాగంగా బైక్ లపై,కార్ల ప్రయాణం చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అనుకోకుండా ఏదైనా జరిగితే కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు.జర్నలిస్టులు తుఫాన్ తగ్గుముఖం పట్టే వరకు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ప్రభుత్వానికి అన్ని విధాల సహకరించి వార్తలు అందించే విధంగా ఉండాలని కోరారు. విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు జరిగితే ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు .

# నిండి ప్రవహిస్తున్న గోనవోని చెరువు

వెల్దండ,అక్టోబర్,30(జనసముద్రం న్యూస్)



వెల్దండ మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గోనవోని చెరువు అలుగు ఫారుతుంది,చెరువును సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్ పరిశీలించారు అనంతరం వెంకటయ్య గౌడ్,మాట్లాడుతూ 2009 సంవత్సరంలో కురుసిన వర్షాలకు నిండిన ఈచెరువు మళ్లీ ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు ఈచెరువు నిండిందని అన్నారు చెరువు నిండడంతో సమీప రైతులు వర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు,ఈ కార్యక్రమంలో ఎండీ రషీద్, కొయ్యల పుల్లయ్య,గుద్దటి కిష్టాలు,మట్ట భరత్,రైతులు చిమ్ముల నందు,షీలా రవి,నాప వెంకటయ్య,మహేష్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ మల్లీయా, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.29)



జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం పులిగిల్ల మాజీ సర్పంచ్ జక్కా సరిత - వెంకట్ రెడ్డి ల దంపతులు కుమారుడు వంశీధర్ రెడ్డి - ఆశృత రెడ్డిల వివాహమునకు మరియు హబ్సిగూడ వాస్తవ్యులు జనాంపల్లి వెంకట్ రెడ్డి కుమార్తె మేఘనా రెడ్డి - వశిష్ట రెడ్డి వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.

## మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.29)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి,విద్యార్థులు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు బుధవారం రోజున 180 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 14వ రోజు అన్నదానం సందర్భంగా కీర్తిశేషులు సబ్బేళ్ళ చిన్నారెడ్డి జ్ఞాపకార్థం స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:29:**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 14వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు సబ్బేళ్ళ చిన్నారెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య వీరాలక్ష్మి వారి కుమారుడు సబ్బేళ్ళ లక్ష్మీనారాయణ రెడ్డి శ్రీమతి సత్యవేణి దంపతులు వారి మనవళ్లు 1.సాయికృష్ణారెడ్డి, 2.మూరళీకృష్ణారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు, స్వాములు కి అన్నదానం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# పీ ర్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజ, స్వాములకు బిక్ష





**గన్నవరం: నియోజకవర్గ ఇన్చార్జ్**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29:**

హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలం,
అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు అయ్యప్ప స్వామి పీఠం వద్ద పిఆర్కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా రామకృష్ణ పూజా కార్యక్రమం, స్వాములకు బిక్ష నిర్వహించారు.
అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమానికి వచ్చు మార్గంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు పూజా కార్యక్రమం నిర్వహించి, స్వామివారి ఆశీస్సులుతీసుకున్న పిఆర్కెఫౌండేషన్ చైర్మన్ గన్నవరం పారా రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గన్నవరం బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు ,గన్నవరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, శేష్ కుమార్, బాపులపాడు తెలుగుదేశం నాయకులు కొల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి లో చిరు వ్యాపారుల పై కూలిన చింతచెట్టు

- రోడ్డున పడ్డ మూడు కుటుంబాలు
- తక్షణసాయంగా సరుకులు వంట సామాగ్రి అందజేత
- వారికి ఇంటి స్థలాలు ఇచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన రాష్ట్ర టిడిపి నాయకుడు పంగులూరి అంజయ్య





**జనసముద్రంన్యూస్, కారంపూడి, అక్టోబర్ 29**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ బొమ్మ సెంటర్లో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున చిరు వ్యాపారుల సముదాయాలపై చింత చెట్టు పడటంతో ఒక ఇల్లు, రెండు షెడ్లు కూలిపోవడంతో దాదాపు మూడు కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి నాయకుడు పంగులూరి అంజయ్య, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , సీనియర్ నాయకులు మస్తాన్ జానీ, మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి, కారంపూడి సర్పంచి సరస్వతి భాయి బాలునాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దెబ్బతిన్న ఇళ్ళకి బదులుగా గ్రామ శివారులో స్థలాలు ఇచ్చి వారికి ఇల్లు కట్టించే విధంగా ప్రతిపాదనలు పంపుతున్నట్లు అలాగే వారిలో దాదాపు నలుగురు అనాధ పిల్లలు ఉన్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకునే విధంగా వారి సమస్యని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీలావు శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి తీసుకెళ్లి వారు సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

అనంతరం బాధితులను పరామర్శించి తక్షణ సాయంగా పదివేల రూపాయలు తోపాటు వారికి సరుకులు, వంట సామాగ్రి అందజేశారు. మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 29:**

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు మాచర్ల పట్టణంలోని పలు ప్రాంతాలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జోరువానను సైతం లెక్కచేయకుండా పర్యవేక్షించారు. తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని మాచర్ల ఎంఆర్ఓ కిరణ్ కుమార్ కి, మున్సిపల్ కమిషనర్ధూళిపాళ్ల వేణుబాబు కి, సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, కొమెర అనంతరాములు, టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య పలువురు రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలం లోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : గంధం మల్లయ్య





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 29:**

మొంథా తుఫాన్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయకర్త బూసా రామాంజనేయులు ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల మధ్య ఉన్న వాగును బుధవారం పరిశీలించటం జరిగింది. వాగు బ్రిడ్జి పై నుంచి పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గంధం మల్లయ్య సూచించారు. ద్విచక్ర వాహనదారులు, ఆటో వాహనదారులు చాలా అప్రమత్తంగా ఉండాలని ఈసందర్భంగా ఆయన కోరారు. వాగు ఉధృతి తగ్గే వరకు ప్రయాణీకులు తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది అని అన్నారు. ఆయన వెంట గోనుగుంట్ల మల్లయ్య పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# భోగ భాగ్యాలను కల్పించే... బొమ్మల నాయుడేశ్వరుడు..







- పరమశివుడి స్వరూపుడే శ్రీ బొమ్మల నాయుడేశ్వరుడు.
- 800లు ఏళ్ల క్రితం నిర్మితమైన పురాతన ఆలయం.
- నాడు -గుప్త నిధుల కోసం నాడు శివలింగాన్ని ధ్వంశం చేసిన స్వార్థపరులు.
- కుందుర్పి జిల్లాలోనే కళాసంపద కాణాచి, చరిత్రకు ప్రతిరూపం కుందుర్పి.
- కోరిన కోరికలు తీర్చే స్వామిగా భక్తులలో నమ్మకం.
- జిల్లాలోనే దేవాలయాలకు పుట్టినిల్లు కుందుర్పి.
- నాడు కళాహీనం, నేడు సుందరంగా నిర్మితమైన ఆలయం
వాడు నిత్య పూజలు కరువు,
- నేడు నిత్య పూజలు అందుకుంటున్న వైనం.

**కుందుర్పి, అక్టోబర్ 29, (జనసముద్రం న్యూస్)**

భక్తదులు స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠతో పూజించితే అలాంటి భక్తాదలకు భోగ ,భాగ్యాలను కల్పించే గొప్ప దేవుడుగా, సాక్షాత్ పరమేశ్వర శక్తి స్వరూపిడిగా శ్రీ బొమ్మల నాయుడేశ్వరుడును విరాజిల్లుతోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆనాటి రాజరికపు రాజుల పాలన గతించిపోయింది. పాళ్లే గాళ్ళ పాలన పాతనమైంది. నేడు ప్రజా ప్రభుత్వాలు పాలనలు ఆచరణలో కొనసాగుతున్నాయి. ఆనాడే అధిక వెయ్యంతో వెచ్చించే రాజులు, పాళ్లే గాళ్ళు దేవాలయాలు నిర్మించారు. ప్రస్తుతం ప్రభుత్వం దేవాలయాలు ఆధ్యాత్మిక చింతన దిశగా ప్రజలు పయనించడానికిఆలయాలుకొత్తగానిర్మించకపోయినా పర్వాలేదు. కానీ ఉన్న కళా సంపద చారిత్రక కలిగిన ఆలయాలును పాడుకాకుండా కాపాడాలని చరిత్రకారులు, భక్తులు భావిస్తున్నారు. కుందుర్పి ,రుద్రంపల్లి, మలయనూరు, కంబదూరు, గ్రామాలలో విజయనగ సామ్రాజ్యం హయమంలో శ్రీకృష్ణదేవరాయలు, కళ్యాణి చాళుక్యులు ,చోళ రాజులు ,పాండవులు, కొనేటి నాయుడు పాలనలులో సుందరమైన గొప్ప ఆలయం అతి సుందరంగా నిర్మించినట్టు శాసనాలు ద్వారా తెలియ జేయడం విశేషం. ఇక్కడ శత్రువులు కోటల్లోకి ప్రవేశించకుండా గ్రామానికి నాలు దిశలు పటిష్టంగా గోడలు ఉండగా. దేవతలకు పూజలు పెద్దగా నోచుకోలేక పోయిన పర్వాలేదు, కానీ దేవత మూర్తి విగ్రహాలను భద్రత ఇక్కడ పటిష్టంగా ఉందని భావించి, పలు ఆలయాలను నిర్మించిన విషయం విదితమే, ఇతర ప్రాంతాల్లో దేవాలయాలు ఎక్కడ నిర్మించిన ఇక్కడ నుండే దేవతమూర్తులు విగ్రహాలును తరలించే వారిని పూర్వీకులు పెద్దలు చెప్పేవారు.

గ్రామాలలో ఏపీలోని అనంతపురం జిల్లాలోనే కుందుర్పిగ్రామంకు ప్రత్యేక చరిత్రకు ప్రతిరూపంగా నిలసిందని స్వయాన పురావస్తు శాఖ అధికారులు, చరిత్రకారులు పేర్కొన్నారు. ఈ విశిష్టత కల ఆలయాలకు జిల్లాలోనే అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక్కడ అపార ఘన చరిత్ర అతి పురాతన ప్రాచీనాలయాలు వెలిశాయి.

అనేక దేవాలయాలకు పుట్టినిల్లుగా జిల్లాలోని కుందుర్పి గ్రామంగా వెరజల్లుతుంది. వీరభద్ర, కోట లక్ష్మీనరసింహ, పేటచెన్నకేశవ, గుమ్ముటంశివాలయం, కనకదుర్గమ్మ, మారెమ్మ, గ్రామ దేవత కుందుర్పమ్మ, శ్రీ మల్లికార్జున,, చంద్ర మల్లేశ్వర, బసవనేశ్వర, ఇలా వందల ఆలయాలు వెలిసి, ఇందులో కొన్ని ప్రసిద్ధిగాంచాయి. గత 800లు సంవత్సరాల క్రితం మండల కేంద్రం కుందుర్పిలో అల్లాపురం రోడ్డులో శ్రీ బొమ్మల నాయుడేశ్వర స్వామి వెలిసాడు. రాయదుర్గం కుందుర్పి రాజ్య పరిపాలన సామ్రాజ్యంలో తిమ్మన్న నాయుడు రాయదుర్గంలో పరిపాలన కొనసాగించేవాడు.

ఈ క్రమంలోని తిమ్మన్న నాయుడు మృతి చెందారు. తద్వారా ఆయన కుమారుడు కుందుర్పి గ్రామంలో వీరు నాన్న తిమ్మన్న నాయుడు పేరున జ్ఞాపకార్థం కోసం సాక్షాత్తు పరమశివుడు శ్రీ బొమ్మల నాయుడేశ్వరుడే, ఆయన శివుని అంశ పుత్రుడే. బొమ్మల నాయుడేశ్వరుడు సుందరమైన ఆలయాన్ని నిర్మించాలని చరిత్రకారులను గ్రామ పెద్దలు, అలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రిలు చెప్పారు. ఈ ఆలయం ఉత్తర మఖ ద్వారంతో వెలిసింది. ఆలయం రెండు ప్రాకారాలతో వెలిసి, గర్భగుడి గుమ్మంద్వారానికిఇరువైపులాలుతో పూర్ణకుంభాలతో వెలిశాయి. ఆలయం తూర్పు దిశకు రెండు చేపలు ఎదురుగా, పడమర దిశ లజ్జ గౌరీ చిత్రాలు వెలిశాయి. ముఖద్వారానికి పైన లక్ష్మీదేవికి ఇరువైపులా గజ రాజులు స్వాగతం పలుకుతున్నట్టు .భక్తాదులకు దర్శనం ఇస్తున్నాయి. ద్వార పాలకులుగా ముఖ ద్వారానికి ఇరువైపులా శైవ పాలకులు ఎడమ చేతిలో ఢమరు, అభయ హస్తం, కుడి చేతిలో త్రిశూలం, గదా ధరించేలా దర్శనమిస్తున్నాయి. ఏ విధంగా రెండు మూర్తుల చిత్రాలను నృత్యం చేస్తున్నట్లు కనిపిస్తున్నాయి. కాగా గర్భాలయంలో ఏకశిలపైన బొమ్మల నాయుడేశ్వరుడు సతీమణులు ఇరువురు లక్ష్మీదేవి, చిన్నమ్మయ దేవి, సుందరమైన నల్ల రాతి శివలింగం నంది మూలవిరాట్ విగ్రహాలు చూపరులను విశేషంగా అలరించేలా శిల్పకళ ఉట్టిపడేలా కళాకారులు మలచడం గొప్ప విశేషం. కోరమిశాల బొమ్మల నాయుడుశ్వరుడు కుడిచేతిలో కత్తి, ఎడమ చేతిలో పిడుబాకు ధరించిన ఆయన ఇరువురు సతీమణిలుకురెండుచేతులుజోడించినమస్కరిస్తున్నట్టు ఆలయంలో కొలువుదీరారు. శివుడికి గొవు రూపంలో అమ్మవారు ప్రత్యేక పూజలు చేసేలా చేతితో గంట,మరో చేతిలో అగరబత్తులు పట్టుకునేలా ఓ అడవి రాజా జంతువు తరహాలో స్వాగతిస్తున్నారు. ఆలయ టాపు భాగంలో శిఖరంతో పాటు శివలింగం ఎదురుగా నంది విగ్రహాలను ప్రతిష్టించారు. ఆలయం ప్రక్కన నాగసర్పాల కట్ట వేప రాగి చెట్టు లు పెంచేలా నిర్మించారు.

శివలింగం అంటే. శివమంటే శుభమని అర్థం. లింగం అంటే ఐశ్వర్యం ఇచ్చే ఈశ్వరుడని అర్థం. భక్తులకు శుభంను కలగజేసి,ఐశ్వర్యం ఇచ్చేవాడే పరమ ఈశ్వరుడు. శివుడిని భక్తులు ఏమనిస్తో భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించి విశేష పూజలు చేసినతో ధనవంతులం అవుతారన్నది గట్టి నమ్మకం. నాడు ఆలయం కలసినంగా నెలకొని నిత్య పూజలకు నోచుకున్నది లేదు. పలు ఏళ్లుగా ఆలయం పాడుబడి ఉండేది. ఆలయంలో స్వార్థపరులు నిధి నిక్షేపాలు కోసం గుప్త నిధులు ఉన్నాయని ఆశతో శివలింగం ను ధ్వంసం చేశారు. తద్వారా భక్తాధులును ఆ గ్రామస్తులు స్వచ్ఛందంగా స్పందించి. ఎవరో వస్తారు ఏదో చేస్తారుని, ప్రభుత్వాలు చేస్తాయి అని కోరకుండా ఎదురు చూఫలు చూడకుండా,అనే నిదాన నినాదానికి స్వస్తి పలికి చెయ్యి చెయ్యి కలిపారు. ఇక ఐక్యత తో దేవాలయం అభివృద్ధికి నడుమ బిగించి సర్వంగ సుందరంగా శివాలయాన్ని తీర్చిదిద్దారు. ఇటీవల కాలంలోనే నల్లటి రాతితో నిర్మించిన సుందరమైన నంది విగ్రహాలను వేద పండితులు ఆలూరి ,కార్తీక్ ఆధ్వర్యంలో మంత్రాచరణ నడుమ ప్రతిష్టించారు. . ఇక్కడ లింగుత్వం రూపంలో ఊరికే దూరంగా , ప్రశాంత వాతావరణంలో కొలువ దీరిన పరమశివుడు ఎదురుగా నల్లరాతి సుందరమైన నంది విగ్రహంను ప్రతిష్టించారు. ఈ దేవాలయం తెల్లటి రాతికి ఆనాడే సుందరంగా నిర్మించి ఎనిమిది వందల సంవత్సరాలు గడిచి వెల్లిన. నేటికి చెక్కచెదరలేదు. ప్రస్తుతం ఆలయ అర్చకుడిగా కుందుర్పి గ్రామానికి చెందిన బోయ, పెద్ద పుల్లారప్ప వారి లక్ష్మణ్ మూర్తి ఆధ్వర్యంలో నిత్య పూజలు నోచుకుంటున్నాయి. ఓ రోజు ఓ భక్తాడు తన కుమార్తెకు ఆరోగ్యం సరిలేదని స్వామివారికి పూజ చేయించి అర్చకుడిచే ఓ నిమ్మకాయను తీసుకెళ్లగా వెంటనే ఆ బాలికకు ఆరోగ్యం మెరుగు కావడంతో ఇనుప బీరువాను వితరణ చేశారు ఆలయానికి. ఈ అర్చకుడు వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మూర్తి , పెద్దగా విద్యాభ్యాసం లేకపోయినా మద్యం , మాంసాధులను భుజించకుండా , దురాలవాట్లకు దూరంగా నిలిచి, సన్మార్గంలో ఆధ్యాత్మిక చింతన దిశలో నడుస్తూ ఆదినుండి శివుడి పరమ భక్తుడిగా మారి , వేద పండితులకు తీసిపోనే విధంగా మంత్రోచ్ఛారణ పఠనం చేయడం విశేషం. సోమవారం, గురువారం స్వామివారికి జలాభిషేకం అభిషేకం, బిల్వా విశేష పూజలును అర్చకులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినం సందర్భంగా పార్వతి పరమేశ్వర్ల ఉత్సవ విగ్రహాలకు కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. ఈ స్వామివారు భక్తులు కోరిన కోరికలు తీర్చిలా వెరజల్లుతున్నారని భక్తులలో ప్రగాఢ విశ్వాసం ఉంది. ఆలయం ఇప్పుడు ఇప్పుడే దినదిన అభివృద్ధి చెందడానికి వైపుగా ముందుకు బుడిబుడి అడుగులు వేస్తుంది. ఆలయానికి చేసే పాలిష్ బండలు సౌకర్యం నిమిత్తం కల్పించడానికి , బీరువాను, బోరును వేయించి దాతలు భక్తి భావాన్ని చాటుకున్నాడు. అర్చకుడు స్వామివారి అని నిత్యం పూజా ఖర్చులను స్వయంగా భరిస్తున్నాడు. ఆ అర్చక స్వామి పాలిష్ బండ్లను పరిచే వృత్తిలో అనుదినం కొనసాగుతూ స్వామి పూజా కార్యక్రమాలను చేపట్టి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. గత ఐదేళ్లగా అనునిత్యం పూజా కార్యక్రమాలను అర్చకుడు లక్షణాన్ని మూర్తి చేపట్టడం గొప్ప విశేషం గా చెప్పుకోవచ్చు. ఆలయముకు వచ్చే భక్తాదుల సౌకర్యార్థం కోసం భక్తులు ఎవరైనా సరే ఆర్థిక వితరణ చేస్తే ఒక గదిని నిర్మించాలని ప్రయత్నిస్తున్నారు. ఏదిఏమైనా భవిష్యత్తులో బొమ్మల నాగేశ్వరుడు స్వామి ఆలయం మరింత పురోభివృద్ధి చెందాలని మనందరం కోరుకుందాం.

# జాతీయ రహదారి ముంపును నివారించండి : యార్లగడ్డ



**గన్నవరం: నియోజకవర్గ ఇన్చార్జ్**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**

విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంతోపాటు, జాతీయ రహదారి కొద్దిపాటి వర్షానికే ముంపు బారిన పడుతున్నాయని తక్షణమే వర్షపు నీరు బయటకు పోయేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ప్రసాదంపాడు గ్రామంలోని తుఫాను ముంపుకు గురైన ప్రాంతాలను ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విమానాశ్రయం నుంచి అమరావతికి గల ప్రధాన రహదారిపై తరచూ వర్షపు నీరు నిలవడం దారుణమనీ సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టి ఈ రహదారి పై వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకుని ప్రజలు, వాహనదారుల ఇబ్బందులుతొలగించాలని ఆదేశించారు.

ప్రసాదంపాడుగ్రామంలోముంపుకు కారణమవుతున్న తిప్పగుంట డ్రైన్ పూడిక తీసి సక్రమంగా నీటిపారుదల జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

జాతీయ రహదారిపై ఎడమవైపున కచ్చా డ్రైన్ తవ్వి గ్రామంలోనూ,రహదారిపైనా నీరు నిలవకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, విజయవాడ రూరల్ మండల తెలుగు మహిళ అధ్యక్షులు నెక్కంటి శ్రీదేవి, టిడిపి నాయకులు బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, కొల్లా ఆనంద్, కోనేరు నాని, పోలిశెట్టి రమణ, గూడపాటి తులసి మోహన్, నభిగాని కొండ, ఉల్లాస శివ, అద్దేపల్లి సాంబు తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపులపాడులో మొంథా తుఫాన్ నష్టపరిహారం కోసం సీపీఎం డిమాండ్

**బండారుగూడెం, అక్టోబర్ 29 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ ) బాపులపాడు మండలం,**

మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా–మార్క్సిస్ట్) పార్టీ నాయకుడు బర్రె లెనిన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బాపులపాడు మండలం, బండారగూడెం గ్రామంలో తుఫాన్ నష్టాన్ని పరిశీలించిన అనంతరం ఆయన ఈ మేరకు ప్రభుత్వాన్ని కోరారు.

?తుఫాన్ ధాటికి రైతులు తీవ్రంగా నష్టపోయారని, చేతికొచ్చిన పంట నేలపాలైందని లెనిన్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వెంటనే ఆర్థికంగా అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆలస్యం చేయకుండా పంట నష్టం అంచనాలను పూర్తి చేసి ప్రతి రైతుకూ పరిహారం ఇవ్వాలని ఆయనడిమాండ్చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు

?పంట నష్టం పరిశీలన, పరిహారం డిమాండ్ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారిణి రుచి, వీఆర్వో (గ్రామ రెవెన్యూ అధికారి) వీఆర్ఏ కలతోటి బాలకృష్ణ, బేతాళ వెంకటేశ్వరరావు, మాదు



చంద్రయ్య తదితర పార్టీ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు. వీరంతా రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

# 15వ వార్డు లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన టీడీపీ నాయకులు, అధికారులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 29:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ముంథా తుఫాన్ ప్రభావం వలన కురుస్తున్న తీవ్రమైన వర్షాలతో 15వ వార్డులో నివసిస్తున్న వారి ఇళ్ళలోకి నీరు రావడంతో ప్రజలందరూ ఇబ్బంది పడ్డారు. దీంతో మాచర్ల ఎంఆర్ఓ కిరణ్ కుమార్, మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు,15వ వార్డు కౌన్సిలర్ కొమెర చందు, కొమెర సాంబ, మంజుల వెంకటేశ్వర్లు, మాచర్ల బాబు,బత్తుల దుర్గారావు,అడవి రాముడు మరియు సచివాలయం సిబ్బంది ,అక్కడి ప్రజలను మరియు వృద్ధులను సచివాలయం వద్దకు తరలించి వారికి పునరావాసం కల్పించారు.

# ఒంటిమిట్టలో తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించిన ఎంపీడీవో సుజాతమ్మ



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 29:**

ఒంటిమిట్ట మేజర్ పంచాయతీ ఒంటిమిట్ట గ్రామములోని వాటర్ ట్యాంకులను బుధవారం పరిశీలించిన ఎంపీడీవో సుజాతమ్మ పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ ట్యాంక్ లో నింపిన నీరు శుభ్రతపై సచివాలయ వైద్య సిబ్బందితో డిపిడి కోరి న్ టాక్సెన్ టెస్ట్ చేసి నీటి శుభ్రతను కనుగొన్నారు అనంతరం నీటిలో బ్లీచింగ్ చల్లడం జరిగింది ముంతా తుఫాన్ కారణంగా కురిసిన వర్షానికి నీరు అపరిశుభ్రత కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు ప్రతి పంచాయతీలో సంబంధిత అధికారులు వాటర్ ట్యాంక్ చుట్టూ ఉన్న కంపచెట్లను పిచ్చి మొక్కలను తొలగించమని ఎంపీడీవో సుజాతమ్మ సిబ్బందిని ఆదేశించారు.

# మండలంలో మొంధా తుఫాను వల్లన ప్రజలకు ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం జనసేన పార్టీ మండలం అధ్యక్షులు చిదరాల మధుబాబు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 29**



చింతలపూడి నగర పంచాయతీలో బాలికల పాఠశాల వద్ద కల్పించినా పునరావాస కేంద్రంని చింతలపూడి తహసీల్దార్ ప్రమద్వర డిప్యూటీ తహసీల్దార్, లతో కలసి భోజనం వడ్డించారు. వారికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కోరారు. చింతలపూడి మండలంలో ఎమ్మెల్యే రోషన్. కుమార్ ఆదేశాలు మేరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా,

ఎప్పటికికప్పుడు అధికారులతో మాట్లాడుతూన్నాను. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే కాల్ చేయాలనీ, ఎవరు ఇబ్బందులు పడవద్దని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో తుపాన్ ముందు జాగ్రత్త తీసుకోవటం వల్లన నష్టాన్ని చాలా వరకు తగ్గించింది. ఎమ్మెల్యే రోషన్ నాలుగు మండలల అధికారులతో గంట గంటకి మాట్లాడుతున్నారు.

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా మాజీ ఎమ్మెల్యేడాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

### తుఫానుతో ప్రజల ఇబ్బందులు పడుతున్నసమయంలో వేడుకలుసరికాదని దూరంగా ఉండాలని నిర్ణయం..



**జనసముద్రంన్యూస్: అనపర్తి, అక్టోబర్ 29:**

మొంథా తుఫాను ప్రభావంతో అనపర్తి నియోజకవర్గంలోని రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇలాంటి సమయంలో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ప్రతి నాయకుడి కర్తవ్యం అని భావిస్తూ, మాజీ ఎమ్మెల్యే, అనపర్తి వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అక్టోబర్ 31న జరగాల్సిన తన జన్మదిన వేడుకలను రద్దు చేసినట్లు ప్రకటించారు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వేడుకలు జరుపుకోవడం సరికాదని,తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు,అభిమానులు ప్రజలకు అండగా నిలవాలని ఆయన తెలిపారు.అలాగే తన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి ఎవరూ అనపర్తికి రావద్దని,ప్రజల పట్ల సహాయం చేయడం తనకు నిజమైన బహుమతిగా భావిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు

# బ్రిడ్జి పై నుంచి ఉధృతం గా ప్రవహించిన పట్లవీడు వాగు



- ఆయా గ్రామాల మధ్య రాకపోకలు బంద్
- ఎత్తైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ని కోరుతున్న ఆయా గ్రామాల ప్రజలు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 29**

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు- యర్రబాలెం గ్రామాల మధ్య ఉన్న వాగు బ్రిడ్జి పై నుంచి ఉధృతం గా ప్రవహించింది. దీంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మాచర్ల ఆర్టీసీ డిపో నుండి పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు వరకు ప్రతిరోజు తిరిగే ఆర్టీసీ బస్సును వాగు బ్రిడ్జి పై నుంచి రావటంతో ఆర్టీసీ అధికారులు ఆపివేయడం జరిగింది. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. వాగు పై ఎత్తైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మా బాధల్ని తీర్చాలని పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కోరుతున్నారు.

# మాకు నష్టపరిహారం ఇప్పించండి : పట్లవీడు మత్స్యకారుల విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 29:**



కొన్ని నెలలుగా మేము చెరువు లో పెంచుకొంటున్న చేప పిల్లలను మొంథా తుఫాన్ నేపథ్యంలో రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా చెరువు లోని వలలను తొలగించి నీటిని వదలటంతో మేము పెంచుకొంటున్న చేప పిల్లలు దిగువకు పోవటం జరిగింది. దీంతో మేము మా జీవనాధారం కోల్పోయామని, మాకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు, యర్రబాలెం గ్రామాల ముదిరాజ్ కులానికి చెందిన మత్స్యకారులు కోరుతున్నారు.




# చెర్లోపల్లి పిఏ సి ఎస్ బ్యాంకును సందర్శించిన సిద్దార్థ జైన్

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, అక్టోబర్ 29:**

చెర్లోపల్లె పి ఏ సి ఎస్ బ్యాంకును సందర్శించిన మినిస్ట్రీ ఆఫ్ కోఆపరేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సిద్ధార్థ జైన్ డిసిఒ ఎం వెంకటసుబ్బయ్య డిఆర్ ఎం గోపికృష్ణ డి సి సి బి సీఈవో రాజామణి నాబార్డ్ డి డి ఎం విజయవిహారి ఎస్ డి ఎల్ సి ఓ శ్రీధర్ శ్రీనివాస్ సీనియర్ ఇన్స్పెక్టర్ అమీర్ సాహెబ్ సిద్ధవటం బ్రాంచ్ మేనేజర్ సూపర్వైజర్ సొసైటీ చైర్ పర్సన్ జయకృష్ణ మరియుసభ్యులు రైతులు పాల్గొన్నారు

సిద్ధార్థ జైన్ వారు మాట్లాడుతూ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్ని రకాల వ్యాపారములు చేయాలని సూచించారు

చైర్ పర్సన్ మాట్లాడుతూ సొసైటీ కి సొంత భవనం నిర్మించుకొనుటకు గతంలో రెవెన్యూ ఆఫీసు వెనుకభాగము లో కేటాయించిన స్థలమునకు అనుమతి మంజూరు చేయించవలసినదిగా విన్నవించడం జరిగింది

ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ సి ఈ ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధి కూలీలలును కడుపు కొడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్.

- -జెసిబో యంత్రాలతో ఉపాధి పనులు.
- -నిబంధనలు విస్మరించిన ఫీల్డ్ అసిస్టెంట్.
- -.లబోధి మంటున్న ఉపాధి కూలీలు.
- -ఎంపీడీవో అధికారికి ఈ ఘటన ఫిర్యాదు చేస్తామన్న వైసిపి నాయకులు.
- -యంత్రాలతో పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్న ఏపీవో. మురళీధర్.

**కుందుర్పి అక్టోబర్ 29 జనసముద్రం న్యూస్ :**

జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులను ప్రభుత్వ నిబంధనలు మేరకు పనులు ఉపాధి కూలీలతో చేయాల్సివుంది. అయితే ప్రభుత్వం నిబంధనలు విస్మరించి యప్,ఏ, పనులను జెసిబి యంత్రాలతో పనులు చేయిస్తున్నారని కూలీలు,,ఆ గ్రామస్తులు, వైసిపి నాయకులు విలేకరులకు తెలిపారు, తద్వారా ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీల కడుపు కొడుతున్నాడు అంటూ ఎనుముల దొడ్డి కూలీలు వాసులు ఆంజనేయులు, ప్రకాష్, కామన్న, గంగన్న,సురేష్, రవిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం రోజు జెసిబి యంత్రాలతో ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలకు కూలీ కల్పించకుండా మూడో వ్యక్తికి తెలియకుండా తిమ్మాపురం రహదారికు సంబంధించిన రెండు కిలోమీటర్ల మేరకు అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటడానికిగుంతలు తవడంతో చాలా బాధాకరమను ఆవేదన చెందుతున్నారు.

కనీసం 20 మంది కూలీలలు మూడు నాలుగు రోజులు పనులు దొరికేవిని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలు కమ్మక్కయి చేతులు మార్చుకొనేందుకే పెద్ద ఎత్తున జెసిపి యంత్రాలతో పనులు చేయించినారని ఆరోపించారు. ఉపాధి పనిని కూలీల కాకుండా జెసిబి యంత్రాలతో పని చేస్తున్న చర్యలు తీసుకోవడానికి మామూళ్ళు దండుకుంటున్నారని గ్రామంలో బహిరంగ ఆరోపణలు వినబడుతున్నాయి. దింతో ఆ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగావ్యవహరించడంతో చాలా బాధాకరమని వారు మదనపడ్డారు. ఉపాధి పనులను పర్యా వేక్షణ కొరవడంతోనే నిబంధనలు విస్మరించి నట్టు తెలుస్తోంది అన్నారు. ఫలితంగా గుట్టు చప్పుడు లేకుండా ఉపాధి పనులును చేయించినందుకు జిల్లా సర్వతో ఉన్నత అధికారి జిల్లా కలెక్టర్ ఆనంద్ సారును ఆశ్ర ఇస్తామని ఆ గ్రామ కూలీలు





విలేకరులకు తెలియజేశారు.

ఇకనైనాసంబంధితఅధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో సోమవారం నిర్వహించే తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా వేదికలో ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, ఈ ఘటనపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ కూలీలు ఆకాంక్షించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారి జిల్లా కలెక్టర్, పిడి అధికారుల యంత్రాంగం వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా జెసిపి యంత్రంతో పనులు చేయించిన వారి పైన కఠినమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం, ఏపీవో, మురళీధరను విలేకరులు వివరణ కోరగా. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఉపాధి పనులను వాస్తవంగా కూలీలతోనే పనిచేయాలిని, జెసిపి యంత్రాలతో పని చేయకూడదని, ఇది నిబంధనలు విస్మరించడమే అని, అలా ఎవరైనా ఈ అసిస్టెంట్లు యంత్రాలతో ఉపాధి పనులు చేస్తే చేస్తే వారిపైన కఠిన చర్యలు చేపడతామని ఏపీవో మురళీధర్ తెలిపారు.

# తుఫాను కారణంగా వరిచేన్లకు భారీ నష్టం – పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి వేణు ,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

- బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో తుఫాను ప్రభావంతో వరిచేన్లు నేలమట్టం
- సుమారు 80 శాతం వరిచేన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి.
- ప్రభుత్వం వెంటనే కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్

**జనసముద్రం న్యూస్:బిక్కవోలు అక్టోబర్:29**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో తుఫాను కారణంగా నష్టపోయిన వరిచేన్లకు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ , డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తుఫాను ప్రభావంతో వరిచేన్లు నేలమట్టం అయ్యాయని,సుమారు 80 శాతం వరిచేన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని,రైతులుభారీనష్టాన్ని చవిచూశారాని, ముఖ్యంగా కౌలు రైతులుతీవ్రఇబ్బందులను ఎదుర్కొంటున్నారాని,గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్



రెడ్డి నాయకత్వంలో అమలైన 'రైతు భరోసా' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పంట నష్టాన్ని భరిస్తూ,ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ (క్రాప్ బుకింగ్)ను సక్రమంగా నిర్వహించేదని తెలిపారు, ప్రస్తుత పరిస్థితుల్లో పంటల నష్టం కారణంగా అప్పుల ఊబిలో పడిన రైతులు కూడా ఉన్నారాని,ప్రభుత్వం వెంటనే స్పందించి,కౌలు రైతుల పంట నష్టానికి తగినపరిహారంఅందించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు భరోసా కల్పించడం,ఇన్సూరెన్స్ సాయం సమర్థవంతంగా అందించడం తక్షణ అవసరమని, రైతుల కష్టాలను తగ్గించేందుకు,ఆర్థిక నష్టాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రాథమిక చర్యలు చేపట్టాలని తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ ,అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయమార్కెట్‌కమిటీమాజీచైర్మన్,తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి), సత్తి హరిప్రసాద్ రెడ్డి(గ్రామ శాఖ అధ్యక్షులు),పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్),బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్‌సీపీరాష్ట్రబూత్ కమిటీ సెక్రటరీ),రొంగల అప్పాజీ(అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ప్రచారకమిటీఅధ్యక్షులు),లపతిసత్యనారాయణ(మాజీ జడ్పీటీసీ), తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# నీట మునిగిన వరిచేలను పరిశీలించి రైతులను ఓదార్చి వారికి భరోసానిచ్చిన నల్లమిల్లి

- రైతులకు నష్టపరిహారం ఇప్పించే విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ
- పందలపాక, ఊలపల్లి, బలభద్రపురం గ్రామాలలో వరి పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే .



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు అక్టోబర్:29**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం పందలపాక,ఊలపల్లి, బలభద్రపురం గ్రామాలలో మొంథా తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు నేల కోరిగి మొలకెత్తిన వరి పంటపొలాలనుఅనపర్తిఎమ్మెల్యేనల్లమిల్లిరామకృష్ణారెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్‌కారణంగారైతాంగంతీవ్రంగానష్టపోయిందని. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిన కారణంగా అధికార యంత్రాంగం సన్నద్ధం అవ్వడం

కారణంగా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా కాపాడగలిగాంగానీ,వరి రైతులు అయితే తీవ్రంగా నష్టపోయారన్నారుమరోపక్క మినుము రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని, మినుము అయితే సంపూర్ణంగా పాడైపోయిందని,ఇవాళ వరి పంట కూడా ఇంకొక 15 రోజుల్లో కోతలు ప్రారంభమయ్యే నేపథ్యంలో ఈరోజు ప్రకృతి వైపరీత్యం రావడం వల్ల మొత్తం పంట అంతా నేలకొరిగిందని,నేలకు ఒరగడమే కాకుండా మొలకలు రావడం జరిగిందన్నారు,ఈ రోజుకే ఈ విధంగా మొక్క ఉంది అంటే రేపు, ఎల్లుండి కల్లా తోడుకున్న గింజలు ఉన్నాయో అవన్నీ కూడా మొలిచిపోయే పరిస్థితి ఉందని,ఈ పరిస్థితిలో రైతాంగం దీనిని ఏ విధంగానూఅమ్ముకోలేనిపరిస్థితివస్తుందని,తప్పనిసరిగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందని, ముఖ్యంగా ఏదైతే ప్రభుత్వ నిబంధనలు ప్రకృతి విపత్తులకు సంబంధించిన నిబంధనలలో పడిపోయిన పంట చేలకు నష్ట పరిహారం కన్నా నీట మునిగిన పంట చేలకు మాత్రమే నష్టపరిహారం ఇవ్వాలని నిబంధనలను ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పెద్ద మనసు చేసుకుని రైతాంగానికి సహకారం అందించాలని కోరారు.ఇవాళ ఇంత తీవ్రమైన తుఫాను ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరగకుండా ముందుకి వెళ్ళాము అంటే అది ముఖ్యమంత్రి చొరవేనని,అధికార యంత్రాంగాన్ని సంపూర్ణంగాసన్నద్ధంచేసి కూటమి నాయకులందరినీ సన్నద్ధం చేసి అందరూ క్షేత్రస్థాయిలో ఉండటం వల్ల ఇబ్బందికరమైన పరిస్థితి నుంచి సురక్షితంగా బయటపడ్డామని,అయినప్పటికీ ప్రకృతి వైపరీత్యం వల్లనష్టపోయినరైతాంగాన్నిఆదుకోవాల్సినఅవసరం ఉందన్నారురైతులకు సంపూర్ణ న్యాయం జరగడం కోసం క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు సంపూర్ణంగా ప్రభుత్వానికి నివేదించమని అధికారులను కోరతా ఉన్నామని,తప్పనిసరిగా మేమందరం ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి రైతుకు న్యాయం జరిగేవరకుమేమందరంముఖ్యమంత్రికి వినిపిస్తామని ఈ సందర్భంగా తెలియచేసిజేశారు.

ఈ కార్యక్రమంలో అధికారులు,బిక్కవోలు మండలం కూటమి నాయకులు, పందలపాక, ఊలపల్లి, బలభద్రపురంగ్రామాలకూటమినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామ స్వచ్ఛ అవార్డు, శానిటేషన్ లో జిల్లాలో మొదటి స్థానం సాధించిన దళిత మహిళా సర్పంచ్.

## పాలనను జీర్ణించుకోలేక కుట్రలు చేస్తున్నారని ఆరోపణ.

**గన్నవరం: అక్టోబర్ 29 జనసముద్రంన్యూస్.**

ఉమ్మడి జిల్లా పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ దళిత మహిళా సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి పై జిల్లాలో మొదట స్థానం అవార్డ్ వచ్చిందని అక్కసు తో అసత్య ఆరోపణలు చేసిన ప్రవీణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంనీ గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్ చేశారు. ఎప్పుడో కట్టిన వాటర్ ట్యాంకు,ఎప్పుడో వేసిన రోడ్డు కు 50 లక్షల బిల్లులు డ్రా చేసినట్లు అసత్య, అబూత కల్పన తో తప్పుడు సమాచారం అధికారులకు, మీడియాకు అగ్రకుల ఆధిపత్యం కలిగిన కూటమి నాయకుడు ప్రవీణ్ అందించాడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు.దమ్ముంటే అతను చేసిన ఆరోపణలు రుజువు చేయాలి అని సర్పంచ్ డిమాండ్ స్వీకరించాలి లేదా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను అని అన్నారు.ఒక ట్యాంక్ కు ఒక రోడ్డుకు బిల్లు చేయాలి అంటే ఏ ఇ, డి ఇ,ఈ ఈ, ఎస్ ఇ,ల సంతకం,ఎం బుక్ చేయాలి.



అది తెలిసి కూడా ఆరోపణ చేయటం వెనుక మూడు నెలలో పంచాయితీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం పోటీ చేయటానికి కుట్రలో భాగమే నాని ఆమే అన్నారు.అసలు ఆలా రెండవ సారి బిల్లులు ఎలా చేసుకుంటా రని ఆమె ప్రశ్నించారు. ప్రవీణ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దం అని ప్రజలందరికీ అర్థం అవుతుందని ఆమె అన్నారు.ఇటీవల పెనుగంచిప్రోలు గ్రామం ఎన్ టీ ఆర్ జిల్లా లో ఉత్తమ గ్రామ స్వచ్ఛ అవార్డు వచ్చింది అని,శానిటేషన్ లో ఐ వి ఆర్ ఎస్ సర్వే లో పెనుగంచిప్రోలు జిల్లా లో మొదటి స్థానం సాధించింది. ఇటీవల యాస్పిరేషన్ బ్లాక్ ప్రగతి పరిశీలన కోసం కేంద్రం నుండి వచ్చిన టీమ్ అధికారి కూడ పెనుగంచిప్రోలు పారిశుధ్య, విధానం,పరిపాలనను ప్రసంశించారని, ఒక దళిత మహిళ పాలన లో ఇంత మంచి పేరు,అవార్డు రావడం జీర్ణించుకోలేక,అసూయ,కులతత్త్వం తో గ్రామానికి చెడ్డ పేరు తెచ్చేందుకు కూటమి పార్టీలకు చెందిన వారు కలసి కుట్రలు కుతంత్రాలు చేస్తూ ఆమెను మానసికంగా వేధిస్తున్నారని

ప్రజలు ఇటువంటి పుకార్లు నమ్మరని పగటి కలలుకన వద్దని కూటమి పార్టీలకు హెచ్చరిక చేస్తున్నాను అని అన్నారు.తప్పుడు ఆరోపణలు చేసిన ప్రవీణ్ అతనికి వెనుక ఉండి నడిపిన వారిపై యస్ సి ఎస్ టి అత్యాచారం కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేదాక సర్పంచ్ కి అండగా ఉంటామని అలాగే ఇటువంటి అభివృద్ధి నిరోధక శక్తులుకు అందరం కలిసి గుణపాఠం చెపుదామని తెలిపారు.

## చింతలపూడిలో ఏర్పాటు చేసిన సహాయ, పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 29**
బుధవారం సాయంత్రం చింతలపూడి పట్టణంలో బాలుర హై స్కూల్ మరియు బాలికల హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన తుఫాన్ ముంపు ప్రాంతాలకు సంబంధించిన 147 మందిని సహాయ పునరావాస కేంద్రాలకు తరలించారు.
పునరావాస కేంద్రాల్లో ప్రభుత్వ ప్రకారం గా ఏర్పాటు చేసిన వసతులు సౌకర్యాల గురించి ఎమ్మెల్యే రేషన్ కుమార్ బాధిత కుటుంబాలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బోయగూడెం చెరువు వద్ద అధికారులు చెరువు గండి పూడ్చిన ప్రాంతాన్ని పరిశీలించారు. బోయ గూడెం ప్రాంతంలో కొంతమంది వీధి దీపాల కోసం చేసిన విజ్ఞప్తి పై రక్షణ స్పందించి వారం రోజుల్లో విద్యుత్తు లైను, లైట్లు ,రహదారి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.
ఆపద సమయంలో తమ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల ప్రాణాలకు ఆస్తికి నష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు

## దప్పేపల్లి సర్పంచ్ కేశవప్ప,పాలెం మాజీ ఎంపీటీసీ గంగయ్యల ఆధ్వర్యంలో 80 కుటుంబాలు టిడిపిలోకి చేరిక..

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలోకి భారీగా చేరికలు..**





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**
రాయచోటి పట్టణంలోనే స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయం మండిపల్లి భవన్ నందు లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లి గ్రామ వైసీపీ సర్పంచ్ కేశవప్ప మరియు పాలెం మాజీ ఎంపీటీసీ గంగయ్య మండల టిడిపి నాయకులు మదనమోహన్ ల ఆధ్వర్యంలో దాదాపు 80 కుటుంబాలు వైసీపీని వీడి గడచిన16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను చూసి రాబోయే రోజులలో మరింత అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారందరికీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం నందు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరే కొత్త వారిని కలుపుకొని మండలాన్ని మరియు గ్రామాలను అభివృద్ధి చేయాలని తెలిపారు... ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి మండల టిడిపి యువ నాయకులు మదనమోహన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, కావాలి ఆంజనేయులు, వెంకటరామరాజు, చిన్న గురయ్యా కృష్ణమోహన్ రెడ్డి, పెద్దరెడ్డి యాదవ్, ఆనంద్, గంటా వెంకటకృష్ణ గంగయ్య, కోనంపేట రజాక్ రమణ, వెంకటేశు, యోగాంజిల్ రెడ్డి, ఓబులేసు, వట్టికాల రమణ ధన,నాగమల్లి నాయుడు, మురళి రెడ్డి మరియు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు...

## బాడేపల్లి వెంకట్రాంరెడ్డి మృతికి సంతాపం తెలిపిన గడికోట మోహన్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**
రామాపురం మండలలోని హాసనాపురం యర్రంగి వాండ్లపల్లె కు చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు బాడేపల్లి వెంకట్రాంరెడ్డి (81) అనారోగ్య కారణంగా కడప ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వెంటనే స్వగ్రామమైన యర్రంగి వాండ్లపల్లి వెళ్లి వెంకటరాంరెడ్డి మృతి పట్ల సంతాపం తెలియచేసిన మాజీ ఎమ్మెల్యే. వారితో వైస్సార్సీపీ నాయకులు లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,దిన్నేపాడు యువ నాయకులు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## తుఫాన్ కారణంగా చెట్టు తొలగింపుతో రహదారి సుగమం చేసిన అధికారులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో మరియు సూర్యచంద్ర పేట లో తుఫాన్ కారణంగా రోడ్లపై చెట్లు పడిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సై సుధీర్ బాబు, కూటమి నాయకులు రెవెన్యూ అధికారులు , పంచాయితీ అధికారులు తో కలిసి జెసిబి సహాయంతో చెట్లను తొలగించి ప్రజలకు దారిని సుగమం చేశారు.

## ముందస్తు వివాహ వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**
రామాపురం మండలం, హస్నాపురం గ్రామం, గొల్లపల్లి కు చెందిన పప్పిరెడ్డి నాగబశిరెడ్డి కుమారుడు వివాహ వేడుకలకు హాజరై ఆశీర్వదించి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి వారితో వైఎస్ఆర్సిపి నాయకులు డిన్నపాటి గజేంద్ర రెడ్డి, నాగేంద్ర రెడ్డి,అమర్నాథ్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మాణిమోహన్ రెడ్డి, వెంకటసుబ్బరెడ్డి, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉగ్రరూపం దాల్చిన మాచర్ల చంద్రవంక వాగు




**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 29:**
మొంథా తుఫాన్ నేపథ్యంలో కురుస్తున్న భారీ వర్షాలకు మాచర్ల చంద్రవంక వాగు బ్రిడ్జి పై నుంచి ప్రవహించటంతో జమ్మలమడక, మాచర్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆ గ్రామ ప్రజలు మాచర్ల పట్టణానికి రావటానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా ఎవ్వరినీ బ్రిడ్జి పైకి రాకుండా జాగ్రత్తలు చేపట్టారు.

## కలెక్టర్ సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిపివో



**జగిత్యాల అక్టోబర్ 29 జన సముద్రం :**
గ్రూప్ -1 నియామకాలలో భాగంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన డిపివో వై. రేవంత్ బుధవారం సమీకృత జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ నేపథ్యంలో నూతన డిపివో గా ఉద్యోగం సాధించినందుకు కలెక్టర్ బి. సత్యప్రసాద్,డిపివో రేవంత్ ను అభినందించారు.ఈ సందర్భంగా నూతన డిపివోకు అంకితభావంతో విధులు పట్ల బాధ్యతలు నిర్వర్తించాలని ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రజలకు కలెక్టర్ ఆదేశాల మేరకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపివో మదన్ మోహన్ పాల్గొన్నారు

## మొంథా తుఫాను పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తం ఉండాలి :మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం

**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 29:**
**(కోహెడ ప్రసాదరావు)**
"మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన జిల్లా అధికారులకు తగిన సూచనలు సలహాలు అందించారు.రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుఫాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు.. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు.
తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.








## ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుంది. భరోసాను నింపిన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జన సముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా అక్టోబర్ 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు బుధవారం పర్యటించారు. ఉదయం జోరు వానలోనే ద్వారాకాతిరుమల మండలం పి. కన్నాపురం గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు.
పొలాల వద్ద రైతులతో మాట్లాడారు దెబ్బతిన్న వరి పొలాలకు ఎమ్మెల్యే స్వయంగా ఉప్పు ద్రావణాన్ని డ్రోన్ ద్వారా పిచికారి చేశారు. రైతులందరిని ప్రభుత్వం తో మాట్లాడి ఆదుకుంటామన్న ఎమ్మెల్యే పంట నష్టం అంచనా వెయ్యాలని అధికారులకు ఆదేశించారు. నష్టపోయిన రైతులకు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముక్కంటి , ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు , రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ ,మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య ,జడ్పీటీసీ శ్యామ్యులు , సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు , అక్కిశెట్టి సుధాకర్ , బొబ్బ రాము ,అద్దంకి రామచంద్రశేఖర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి, చెన్నకేశవులు , ఎమ్మార్వో సుబ్బారావు , ఎంపీడీవో ప్రకాష్ , ఎస్సై సుధీర్ , గ్రామ పార్టీ అధ్యక్షులు కూరపాటి రమేష్ , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , నాదెళ్ల వెంకటేశ్వరరావు ,మండల కూటమి నాయకులు తదితరులున్నారు.

## మంత్రి మండిపల్లి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు

**- గురిగింజకుంట గ్రామ వైసీపీ సర్పంచ్ రఘునాథ రెడ్డి, మధుసుధన్ రెడ్డిల ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక..**
**- 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం చూసి వైసిపి నుండి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున టిడిపిలోకి చేరికలు**

**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**
పట్టణంలోనే స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయం మండిపల్లి భవన్ నందు సంబేపల్లి మండలం గురిగింజకుంట గ్రామ వైసీపీ సర్పంచ్ రఘునాథరెడ్డి మరియు 100 ఎకరాల రంగారెడ్డి మధుసూదన్ రెడ్డి కోటిరెడ్డి ల ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు వైసీపీని వీడి గడచిన16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను చూసి రాబోయే రోజులలో మరింత అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబేపల్లి మండలం నందు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరే కొత్త వారిని కలుపుకొని మండలాన్ని మరియు గ్రామాలను అభివృద్ధి చేయాలని తెలిపారు... ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి మండల టిడిపి నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి మరియు మండల టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు...





## మాల మహానాడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29.**
విజయపురిసౌత్ డౌన్ మార్కెట్ కు చెందిన గండిబోయిన గౌరమ్మ ఆమె కుమార్తె పద్మ గృహం మొంథా తుఫాన్ నేపథ్యంలో నేలమట్టం అయినందున అలాగే నీలపు రాజుకు చెందిన పూరి గుడిసె వర్షంతో తడిచినందున వారికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ , రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఉద్యోగస్తులు సంఘం అధ్యక్షులు చింతమళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో స్థానిక మాల మహానాడు అధ్యక్షులు చింతమళ్ల యాకోబు , ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, వైస్ ప్రెసిడెంట్ చింతమళ్ల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో టార్పాలిన్ పట్టాలను బుధవారం రోజు అందించడం జరిగింది. అలాగే స్థానిక సీ టైపు,డీ టైపు, ఫిల్టర్ హౌస్, మెహర్ బాబా స్కూల్ పరిధిలోని పలువురు పేదలకు టార్పాలిన్ పట్టాలను అందించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక మాల మహానాడు సభ్యులు రవికుమార్, గంట పద్మారావు, అంది రాంబాబు, గుర్రం యోహాను, జై రావు, నాగేంద్రబాబు, సాతులూరి హరీష్, శ్రీనివాస్ (పండు), సామెలు, గోపి, సాల్మను, శ్రీను పలువురు పాల్గొన్నారు.

## 31వ తేదీన లక్కిరెడ్డిపల్లి నందు జరిగే జిల్లా కళాకారుల సమావేశం కళాకారులు అందరు హాజరై విజయవంతం చేయాలి

**అన్నమయ్య జిల్లా సీనియర్ సకల కళాకారుల పిలుపు**

**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**
అన్నమయ్యజిల్లా లోని లక్కిరెడ్డిపల్లి లో రాయచోటి - వేంపల్లి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణం లోని ఆర్ ఆర్ ఆర్ కళ్యాణ మండపంలో సకల కళాకారుల సమావేశం ఈనెల 31 శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమగుననీ కళాకారులు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.
అన్నమయ్య జిల్లా లోని పీలేరు,మదనపల్లి, తంబళ్లపల్లె, కోడూరు,రాజంపేట,రాయచోటి నియోజకవర్గముల లోని అన్ని మండలాలకు సంబంధించిన చెక్కభజన, కోలాటం, తాళం భజన, పండరిభజన,హరికథ,ఒగ్గుకథ, తోలు బొమ్మలు, బుర్రకథ, వీధినాటకములు,టి.వి.రేడియో,సినిమా, జానపద,సంగీతగాయకులు, రంగస్థల కళాకారులు, వాయుధ్య (హార్మినిస్ట్, తబలా, డప్పు, డొలక్, మృదంగం,కీ బోర్డు,ఫ్లూట్, రిథమ్ ప్యాడ్ తదితర ) కళాకారులు హాజరు కావాలని కోరడమైనది.
ఈ సమావేశంలో కళాకారులు ఎదుర్కొనే సమస్యలపై చర్చించడం జరుగుతుంది. కళాకారుల అందరి ఆమోదంతో అన్నమయ్య జిల్లా లోని సకల కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా అధికారుల, నాయకుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించు కోవాలన్నదే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. కళాకారులు ఐక్యతతో నియమ నిబంధనలతో ముందుకు నడవాలని ప్రతి ఒక్క కళాకారుడు ఈ సమావేశంలో పాల్గొనీ విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు




## తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాటూరి



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 29**
హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన మాటూరి శ్రీనివాస్ గౌడ్ గతంలో ప్రజారాజ్యం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ప్రస్తుతం తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతూ బీసీ ఉద్యమాల పట్ల అంకితభావంతో పని చేయడానికి గుర్తించి తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగినది .ఈ సందర్భంగా మాటూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నన్ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన పట్ల తీన్మార్ మల్లన్న కి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన మాటూరు శ్రీనివాస్ గౌడ్ కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన సందర్భంగా స్థానిక బీసీ నాయకులు సంగెం సత్యనారాయణ మరియు వివిధ కుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు

# ముస్లిం కాలనీ వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలి బిసిపిఎం
## మడిపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి.





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 29,**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ ,ఎంప్లాయిస్ కాలనీల ప్రజలు వర్షాలు వచ్చినా ప్రతిసారి తాము తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వరద నీరు తమ ఇళ్లల్లోకి ప్రవహిస్తుందని రోడ్లు ఇల్లు వర్షపు నీటితో నిండిపోయి ఇంట్లో నివసించడానికి అవకాశం లేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని తమ ఇళ్లల్లోకి పాములు తేళ్లు వస్తున్నాయని వరద ముంపుకు పదేపదే గురవుతున్నామని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకి ప్రజాప్రతినిధులకు తెలియజేసిన ఉపయోగం లేకుండా పోయిందని ఈరోజు వర్షపు నీటితో మునిగిపోయిన కాలునీ ప్రజలను పరామర్శించి సమస్యలు పరిశీలించడం కోసం వెళ్లిన సిపిఎం బృందం ముందు తమ ఆవేదనను కాలనీవాసులు తెలియజేశారు. విషయాన్ని వెంటనే సిపిఎం నాయకులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పరిశీలన కోసం వచ్చామని కమిషనర్ గారు అందుబాటులో లేరని వచ్చిన అధికారులు తెలియజేయడంతో ఆగ్రహించిన ప్రజలు కమిషనర్ వెంటనే రావాలని తమ సమస్యలను

పరిష్కరించాలని వరద నీటితో చిక్కుకున్న మాకు తక్షణం వర్షపు నీరు బయటకు పోవడానికి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మధిర వైరా రహదారిపై ఆందోళన నిర్వహించటం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు

మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు తీవ్రమైన నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం ఈ ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ ఎంప్లాయిస్ కాలనీ ప్రజల దుస్థితి. వర్షాలకు నీరంతా ఇళ్లల్లోకి ప్రవహించి రోడ్డుకు ఇంటికి డ్రైనేజీ కాలువకు తేడా లేకుండా వరద నీరుతో నిండిపోయాయి అని అన్నారు. ప్రజల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని అన్నారు. మోడల్ కాలనీ అని బట్టి విక్రమార్క గారి హామీ, అది మరుగు నీటి కాలనీగా మారిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు అని అన్నారు.

మా కాలనీని మోడల్ కాలనీగా చేయకపోయినా పర్వాలేదు కానీ మరుగునీరు పోయేటట్లు వర్షపు నీరు బయటకి వెళ్ళేటట్లు కనీస డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి సిసి రోడ్లు నిర్మిస్తే చాలు అని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాయకులను అధికారులను అడిగి అడిగి వారి హామీలు విని విని తమకు ఎలాంటి న్యాయం జరగలేదని అందుకే ఈరోజు ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారని అన్నారు. ప్రజలు చేసే న్యాయమైన పోరాటానికి సిపిఎం మద్దతు ఉంటుందని వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమిస్తామని వారి పట్ల సవతి తల్లి ప్రేమ సరికాదని వెంటనే శాశ్వత పరిష్కారంగా రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీలం నరసింహారావు మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మరియు ఇతర నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

అనంతరం ఆందోళన కార్యక్రమం వద్దకు వచ్చిన మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ పట్టణ సీఐ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించి ముస్లిం కాలనీ హనుమాన్ కాలనీ ఎంప్లాయిస్ కాలనీలోని వరద నీటితో నష్టపోయిన ప్రాంతాలని పరిశీలించి తక్షణ సహాయక చర్యలను చేపట్టారు. స్పందించిన అధికారులకు సిపిఎం పార్టీ ధన్యవాదాలు తెలియజేసింది

# ఉగ్రరూపంతో ప్రవహిస్తున్న డిండి ప్రాజెక్ట్,రాకపోకలు బంద్




**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29: డిండి :-**

మూంథాతుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని వాగులు,వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మంగళారం నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్-శ్రీశైలం765 జాతీయ రహదారిలోని దుందుభి నది పై గల డిండి ప్రాజెక్ట్ స్పిల్ వే పై నుండి కృష్ణమ్మ ఉగ్రరూపంతో ప్రవహిస్తోంది.బుధవారం నీటి ప్రవాహ ఉగ్రరూపానికి శ్రీశైలం,అచ్చంపేట వెళ్లే మార్గంలోని అలుగులలో గల బ్రిడ్జి పై నుండి నీటి ప్రవాహం అధికమై రోడ్డు మార్గం కోతకు గురి కావడంతో డిండి,ఉప్పునుంతల పోలీసు వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రోడ్డు మార్గాన్ని మూసివేశారు.

డిండి నుండి దేవరకొండ వెళ్లే మార్గంలోని లింగమయ్య గుడి వంపు వద్ద గల రోడ్డుపై నీటి ప్రవాహంఅధికంకావడంతోరోడ్డుమార్గాన్ని మూసివేశారు.

నీటి ప్రవాహం తగ్గేవరకు ఈ రోడ్ల గుండా వెళ్లే ప్రయాణికులుప్రత్యామ్నాయమార్గాలనుఎంచుకోవాల ని డిండి ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.దీంతో ప్రయాణికులు తీవ్ర నిరాశకు గురై ప్రాజెక్టు అందాలను తిలకించి వెనుతిరిగి వెళ్ళిపోయారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అందాలను తిలకించేందుకు డిండి,పరిసర గ్రామ ప్రజలు,సందర్శకులతో ప్రాజెక్టు పరిసరాలు కిక్కిరిసిపోయాయి.ప్రాజెక్టువద్దఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ బాలకృష్ణ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

మత్స్యకారులు ప్రాజెక్టులోకి చేపల వేటకు వెళ్ళొద్దని హెచ్చరించారు.765 జాతీయ రహదారి అయిన తర్వాత అతి భారీ వర్షాల కారణంగా డిండి నుండి శ్రీశైలానికి రాకపోకలు బంద్ కావడం ఇదే మొదటి సారిఅని గ్రామస్తులు,ప్రయాణికులు తెలిపారు.డిండి పోలీస్ స్టేషన్ నుండి ఎడ్లగండ తండా కి వెళ్లే రోడ్డు మార్గంలో చెట్టు,కరెంటు స్తంభం విరిగి రోడ్డుపై పడటంతో పడడంతో తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏఎస్పీ మౌనిక డిండి చేరుకొని పరిస్థితులను పర్యవేక్షించారు.

# కంచి కామకోటి పీఠాధిపతి సిద్దిపేట జిల్లా మరిపడిగ పర్యటన

- వేదమంత్రాలతో పండితుల పూర్ణ కుంభ స్వాగతం
- జిల్లా యంత్రాంగం పక్షాన కలెక్టర్ హైమావతి ఘనస్వాగతం
-విజయదుర్గ అమ్మవారి కి స్వర్ణ కిరీట ధారణ
-మరిపడిగలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ




**జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 29:**
**( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ కు కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి శంకరాచార్య మహా స్వామి గళ్ బుధవారం చేరుకున్నారు .

వేదమంత్రాలతో పండితులు పూర్ణకుంభ స్వాగతం స్వాగతం పలికారు. ఇటు జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ కే. హైమావతి స్వామివారికి ఘనస్వాగతం పలికారు. తమిళనాడు రాష్ట్రంలోని కంచీపురంలో ఆదిశంకరాచార్యుల స్థాపనలో ఉన్న పీఠం పరంపరలో భాగంగా 70వ పీఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి మహగళ్ కొనసాగుతున్నారు.

ఇటీవలే ఈ మఠం ఉత్తరాధికారిగా 71వ పీఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ సత్యేంద్ర సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి నియమితులయ్యారు.

ఈ మఠానికి తెలుగు రాష్ట్రాలలోనే కాక దేశములో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. ఇక్కడి స్వామి వారిని సాక్షాత్తు జగద్గురువుగా, శంకరాచార్యులుగా కొలుస్తారు.ఇక్కడి స్వామివారి రాక సందర్భంగా ప్రభుత్వం పటిష్టమైన జడ్ క్యాటగిరి తో కూడిన బందోబస్తు చర్యలను ఏర్పాటు చేసింది. మరిపడి గ్రామములోని శ్రీ సంతాన మల్లికార్జున సమేత విజయ దుర్గ అమ్మవారి దేవాలయం కంచి కామకోటిపీఠంఆధ్వర్యంలో పూజలందుకుంటున్నది. ఈ నేపథ్యంలో మరిపడిగా గ్రామానికి కంచి కామకోటి పీఠం అధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి సందర్శించారు. బుధవారం ఉదయం 11 గంటలకల్లా గ్రామం చేరుకున్న స్వామివారికి ఘనస్వాగతం లభించింది. శ్రీ సంతాన మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాధి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరము అమ్మవారి విగ్రహానికి కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ జయేంద్ర సరస్వతి స్వర్ణ కిరీట ధారణ గావించారు. అనంతరం స్వామి వారు భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం గావించారు. ఉదయం నుండి తుఫాను కారణంగా వర్షం పడుతున్న భక్తులు పెద్ద సంఖ్యలో గ్రామం చేరుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో తోగుట మండలం రాంపూరం లోని శ్రీశ్రీశ్రీ గురు మదనానంద సరస్వతి స్వామి (తోగుట స్వామి) పాల్గొన్నారు. అలాగే శ్రీ సంతాన మల్లికార్జున సమేత విజయ దుర్గ ఆలయ నిర్వహకులు చెప్పాల హరినాథ శర్మ, పలువురు వేద పండితులు పలువురు వేద పండితులు భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ గురుకుల్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(అక్టోబర్.29)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీ గురుకుల్ కళాశాలలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ గురుకుల్ (సేవ్ గురుకుల్) లో భాగంగా గురుకుల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టడం జరిగింది.గురుకుల్ కి పూర్వ వైభవం తేవడానికి ముందుగా పరిసర ప్రాంతాలు మొత్తం శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా గురుకుల్ పరిరక్షణ సమితి చేస్తున్న కార్యక్రమాలను చూసిన ప్రజలు చాలా సంతోష వ్యక్తం చేస్తున్నారు.ఇంకా ఇటువంటి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లి గురుకుల్ కి పురవైభవం తేవడానికి కృషి చేయాలని వారు



అన్నారు.బుధవారం రోజున ఉదయం ఆరు గంటల నుంచి ప్రారంభమైన

ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం గురుకుల్ ప్రాంగణమంతా ఒక పండగ వాతావరణంల కనిపించింది.ఈ కార్యక్రమంలో గురుకుల్ పరిరక్షణ సమితి సభ్యులు,వాకర్ అసోసియేషన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,అన్ని రాజకీయ పార్టీల నాయకులు,జేఏసీ నాయకులు,విద్యార్థులు.

,గురుకుల్కళాశాలమరియుపాఠశాల అధ్యాపకులు, గురుకుల్ సేవ్ అని నినాదాలు చేస్తూ స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా గురుకుల్ పరిరక్షణ సమితి వారు ఈ కార్యక్రమానికి సహకరించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ కి మరియు సిబ్బందికి, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కి,ఇన్స్పెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.(స్వచ్ గురుకుల్ ప్రతి నెల4ఆదివారంరోజు చేపడతామని తెలియజేయడం జరిగింది.)

# భారీ వర్షాలతో నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి.
## టిఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్



**జనసముద్రం న్యూస్ 29 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా రాత్రి నుండి ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని అనేక గ్రామాల్లో పత్తి వరి మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి శ్రమించి ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన పంట నోటి కాడికి వచ్చే సమయానికి నీటి పాలవుతుంది దేశానికి అన్నం పెట్టే రైతన్న అన్నమో రామచంద్రా అని ఏడ్చే రోజు వచ్చింది తక్షణ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలను సర్వే చేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. అలాగే ఐకెపి సెంటర్లు ఓపెనింగ్ చేశారు కానీ మిల్లులు అలర్ట్ చేయలేదు కాబట్టి మిల్లులు అలర్ట్ చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నాము అలాగే యాసంగి పంటలకు బోనస్ ఇవ్వలేదు బోనస్ మీద స్పష్టమైన ప్రకటన చేయాలని ఈ సందర్భంగా భాస్కర్ కోరారు.

# అంతర్ రాష్ట్రదొంగల ముఠా ప్రధాన నిందితుడుని అరెస్ట్ చేసిన జగిత్యాల రూరల్ పోలీసులు




**జగిత్యాల అక్టోబర్ 29 జనసముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ పోలీసు లు అంతర్ రాష్ట్రదొంగల ముఠాలోని ప్రధాన నిందితుడు అనీల్ను అరెస్ట్ చేసిన జగిత్యాల రూరల్ పోలీసులు గత వారం ముగ్గురు దొంగలను పట్టకున్న పోలీసులు పట్టుకునే క్రమంలో పారిపోయిన ప్రధాన నిందిదు అనీల్ అనే దొంగ మహారాష్ట్రతోపాటు జగిత్యాల, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో చోరీలకు పాల్పడ్డట్లు పోలీసుల వెల్లడి నిందితుడి నుంచి 24.50 గ్రాముల బంగారం, ఓ కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు అరెస్ట్ వివరాలను వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్.

# ముస్లిం కాలనీలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యను
## పరిష్కారం చేసిన మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్..

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 29,**



ముస్లిం కాలనీ సమస్య పరిష్కారంలో కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, మోదుగ బాబు ఎర్రగుంట రమేష్, రెండో వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జ్ షన్ను తదితరులు.. ఇళ్లల్లోకి చేరిన వరదనీరు ను జెసిబి తో కాలువ తీసి చెరువుకు మళ్లించిన అధికారులు.

.ఆనందం వ్యక్తం చేసిన ముస్లిం కాలనీ ప్రజలు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా. భద్రాద్రిలో మెగారక్తదానశిబిరం



**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాలమేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో భద్రాచలం డివిజన్ పోలీస్ శాఖ అక్టోబర్ 31 శుక్రవారం భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పట్టణ సిఐ యం. నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.రక్తదానం అనేది ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదిస్తుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో లో యువత , విద్యార్థులు, ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భద్రాచలం స్టేషన్ హౌస్ ఆఫీసర్ కోరారు.

# ఉప ముఖ్యమంత్రిని భట్టి విక్రమార్క ని కలసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 29**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఇటీవల కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ నిర్మాణ భూ సేకరణ 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలపగ నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులు వారికి ప్రభుత్వ విప్ వివరించడం జరిగింది.

# మెంథా తుఫాన్ ప్రభావంతో బిజినపల్లి భారీ వర్షం



**జనసముద్రం న్యూస్ 29 అక్టోబర్ బిజినపల్లి**

బిజినపల్లి మండలంలో మెంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుండి బుదవరం మధ్యాహ్నం వరకు కుండపోత వర్షం కురిసింది. గంటల తరబడి కురిసిన ఈ భారీ వర్షం కారణంగా రహదారులు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగిపోగా, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు

# మానకోట జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంత పురుషోత్తం

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 29**



మహబూబాబాద్ జిల్లా ప్రజలకు మరియు రైతులకు తెలియజేయునది ఏమనగా, రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉండటం వలన మొక్కజొన్నలు మరియు వడ్లు రోడ్లమీద వివిధ వరికల్లాలలో ఆరబోసుకున్న పంటలు ఉంటే దగ్గర్లో రైతు వేదిక మరియు ప్రభుత్వ కట్టడాలు దగ్గరికి తరలించండి లేదా ఇంటి దగ్గరికి తరలించుకోండి. జాగ్రత్త చేసుకోగలరు. పొలాలకు, చేను చేలకలకు వెళ్లకండి, ఎందుకంటే పిడుగుపాటు ప్రమాదాలు సంభవిస్తాయి మరియు వరదలు వస్తాయి. చెరువుల అలుగుల దగ్గర మరియు చేపల వేటకు వెళ్ళకండి. చిన్న పిల్లలను ఈ వర్షంలో బయటకు పంపకండి. అత్యవసరం ఉంటేనే పెద్ద వాళ్ళు మాత్రమే వెళ్ళగలరు. యువజన సంఘం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు దొంత పురుషోత్తం

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram